## అక్రమ రిజిస్ట్రేషన్‌లపై ఉన్నత స్థాయి విచారణ

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి** :తాండూరు సబ్ రిజిస్ట్రార్ కార్యలయంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్‌లపై ఉన్నత స్థాయి విచారణ కొనసాగుతుంది. ఒక ఉద్యోగిని సస్పెండ్ చేసిన అధికారులు మరో ఉద్యోగిపై వేటు వేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఇందుకు సబంధించి ప్రాథమిక విచారణ పూర్తి చేసిన అధికారులు తాండూరులో ఆడిటింగ్ నిర్వహించారు. అయితే, ఇప్పటికే సస్పెన్షన్‌కు గురైన ఫసియోద్దిన్ అనేఅధికారి తనకు న్యాయం జరగాలని రాజకీయ పెద్దలను ఆశ్రయించినట్లు తెలిసింది. అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో తన ప్రమేయం కన్న రాజకీయ ప్రమేయం ఎక్కువగా ఉందని ఆయన వాపోయినట్లు తెలిసింది. తమ శాఖలో పనిచేస్తున్న కొంత మంది సహాచర ఉద్యోగుల ప్రోద్బలంతో తాను రిజిస్ట్రేషనలకు పచ్చజెండా ఉపానని తెలిపినట్లు సమాచారం.అక్రమంగాజరిగిన రిజిస్ట్రేన్‌లపైసీరియస్‌గాతీసుకున్నఉన్నతాధికారులు ఆ డ్యాక్యూమెంట్లను నిషితంగా పరిశీలిస్తున్నారు. అక్రమంగా జరిగిన రిస్ట్రేషన్‌లకు సంబందించి డాక్యూవెంట్‌లపై తదుపరి ఎలాంటి క్రయవిక్రయాలు జరుపరాదని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ రిజిస్ట్రేన్ జరిగిన ప్లాట్లను మరోకరికి విక్రయించకుండా నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిసింది.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త

## జూన్ 3 నుంచి 22 వరకు రెవెన్యూ సదస్సులు

**తలకొండపల్లి మే 30, ప్రభాతవార్త:**

తల కొండపల్లి మండలంలో జూన్ 3 నుంచి 22 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ నాగార్జున తెలిపారు. మండలంలో రెవెన్యూ సిబ్బంది నీ రెండు టీములుగా ఏర్పాటు చేసి ఈ 22 వరకు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

జూన్ 3న ఉదయం 10:30 గంటలకు తలకొండపల్లి, చీపు నుంతల, 4 నబదనాపూర్, చుక్కాపూర్, 5న పడకల్, ఎడవెల్లి6న చెన్నారం, శ్రీ రామకృష్ణాపురం, 9 న లింగరావుపల్లి, గర్విపల్లి, 10నచంద్రధన, ఖానాపూర్ ,11న జూలపల్లి, వెంకట్రావుపేట్12 న గట్టు ఇప్పలపల్లి,అంతారం13న మెదక్ పల్లి, వెంకటాపూర్ పట్టి వెల్జాల్, 16న రాంపూర్, తిమ్మాపూర్ 17న వెల్జల్ రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నందున రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలున్నారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

## అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే30, ప్రభాతవార్త:** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారుల ు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్ల ు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.పట్టణ కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద, సభాస్థలి వేదికను పూలతో అందంగా అలంకరించేందుకు ఉద్యానవన శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారుల ు ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలు, నూతన రేషన్ కార్డులు, స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ, గ్రామ పంచాయతీ అధికారులకు నియామక పత్రాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత శాఖల అధికారుల ు కలెక్టర్ ఆదేశించారు.పోలీసు గౌరవ వందనంతోపాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ కు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అదనపు ఎస్పీ టి.వి.హ నుమంత్ రావు, ఆర్డీఓ వాసు చంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్మికులకుజీతభత్యాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్, మే 30, ప్రభాతవార్త:** ప్రభుత్వ విభాగాల్లో వేతన సవరణ కమిటీ పరిగణను బట్టి దినసరి కార్మికులకు జీత భత్యాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో నాన్ మాస్టర్ రోల్ ఉద్యోగ వేతన స్థిరీకరణ (ఎన్ఎంఆర్) పై వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తున్న హాజరు పట్టిక(ఎన్ఎంఆర్)లో లేని కార్మికులకు వేతన సవరణ కమిటీ సిఫారసు మేరకు కనీస వేతనాల ు అందించాలన్నారు. నైపుణ్యం, నైపుణ్యం లేని, పాక్షిక నైపుణ్యం కలిగిన దినసరి కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి వేతనాల పెంపుకు అ నుగుణంగా అందించాలన్నారు. గ్రామీణ, మున్సిపల్ పరిధిల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వాల్యా నాయక్, డిహెచ్ఎస్ఓ సత్తార్, డిఎంహెచ్ఓ వెంకటరవణ, విద్యుత్ శాఖ ఎస్ఇ రవి ప్రసాద్, డిబిసిడిఓ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీలకు కమిషనర్ల నియామకం

**శామీర్‌పేట, మే 30, ప్రభాతవార్త:**శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని అలియాబాద్, మూడుచింతలపల్లి గ్రామాలు నూతన మున్సిపాల్టీలుగా ఏర్పాటు కావటంతో వాటికి నూతన కమిషనర్లు ఆయా కార్యాలయాల్లో బాధ్యతలు చేపట్టారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ నూతన మున్సిపల్ కార్యాలయంలో నాగారం మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్ అలియాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా విచ్చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అదే విధంగ మూడుచింతలపల్లి నూతన మున్సిపాల్టీ కావటంతో కమిషనర్‌గా పవన్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఇక అలియాబాద్, మూడుచింతలపల్లి నూతన మున్సిపాల్టీలు కావటంతో మున్సిపల్ పరిపాలన ప్రారంభం అయినట్లు చెప్పవచ్చు. అలియాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా నియమితులైన చంద్రశేఖర్‌ను అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచు కంటం కృష్ణారెడ్డి సన్మానించి అభినందనలు తెలియజేశారు. దీనిలో పంచాయతీ కార్యదర్శులుగా ఉన్న శ్రీనివాస్, వేణుగోపాల్, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. గురువారం ఆయా మున్సిపాల్టీల కమిషనర్లు బాద్యతలు ప్రస్తుత గ్రామపంచాయతీ కార్యాలయాల్లో చేపట్టారు.

## రఘునందన్‌కు అరుదైన గౌరవం

**శామీర్‌పేట,మే30, ప్రభాతవార్త :** పొగాకు నియంత్రణ విషయంలో కేశవరం గ్రామానికి చెందిన టుబాకో కంట్రోల్ రిసోర్సుపర్సన్ మాచన రఘునందన్‌కు అరుదైన గౌరవం దక్కింది. జాతీయ స్థాయిలోనూ గుర్తింపును సాధించారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని కేశవరం గ్రామానికి చెందిన మాచన రఘునందన్ పొగాకు నియంత్రణకు ప్రజల్లో చైతన్యం చేస్తూ విశేష కృషి చేసి మంచి గుర్తింపును పొందారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన పొగాకు నియంత్రణకు ర్యాలీ, వర్క్‌షాపులో పాల్గొన్నారు. పంజాబ్,ఛండీగడ్‌కు చెందిన రిసోర్సు సెంటర్ ఫర్ టుబాకో కంట్రోల్ (ఆర్‌సిటిసి) వారు రఘునందన్‌ను జాతీయ స్థాయి పొగాకు నియంత్రణ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించే నిపుణునిగా పరిగణిస్తూ వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆర్‌సిటిసి, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తం ఆధ్వర్యంలో మంగళ, బుధ వారాల్లో ఆన్‌లైన్‌లో 42పేజీల నివేధికను పంపటం జరిగిందని మాచన రఘునందన్ పేర్కొన్నారు. గత 22ఏళ్లుగా పొగాకు నియంత్రణకు కృషి చేస్తున్న విషయాన్ని ఆయన వివరించారు. సమాజ హితంతో పొగాకు నియంత్రణను దృష్టిలో పెట్టుకుని దేశవ్యాప్తంగా నిర్వహించే టుబాకో కంట్రోల్ సదస్సుకు శిక్షణ ఇవ్వటానికి హాజరు కావటం జరుగుతుందని మాచన రఘునందన్ పేర్కొన్నారు. ఆర్‌సిటిసి ఆచార్యులు డాక్టర్ రాకేశ్ మహాజన్ ఈ విషయాన్ని తెలియజేసినట్లు రఘునందన్ వివరించారు. మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కార్యక్రమాల్లో రిసోర్సుపర్సన్‌గా మాచన రఘునందన్ పాల్గొననున్నారు.

# రేషన్ షాపుల నిర్వహణలో సమయపాలన పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**సన్నబియ్యం పంపిణీలలో సమస్యలు తలెత్తకుండా చూడాలి : జిల్లా అదనపు కలెక్టన్ విజయేందర్‌రెడ్డి**

**మేడ్చల్‌జిల్లాప్రతినిధి.మే30,ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీలోరేషన్‌కార్డుదారులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండాతగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏఎస్‌ఓలు ,డిప్యూటీ తహశీల్దార్‌లు,రేషన్‌డీలర్లు,స్టేజ్ 1,స్టేజ్ 2 కాంట్రాక్టర్లతో రేషన్‌కార్డు లబ్దిదారులకు వచ్చే నెల 1వ తేదీ నుండి మూడు నెలలకు సన్నబియ్యం ఒకేసారి పంపిణీ చేయనున్న ందున అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,స్టాక్ నిల్వలు,విదివిదానాలు తదితర అంశాలపై డిఎం సుగుణబాయి,డిఎస్ఓశ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి సమీక్షించి దిశానిర్దేశం చేశారు.జిల్లాలో 618 షాపులు ఉండగా మూడు నెలలకు 32933.198 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం కేటాయించారు.ఈ సందర్భంగా అదనపుకలెక్టర్‌మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేషన్‌కార్డు కలిగిన ప్రతి లబ్దిదారులకు వచ్చేనెల1వ తేదీ నుండి జూన్, జులై.ఆగస్టు మసాలకు సరిపడాసన్నబియ్యం ఒకేసారి పంపిణీ చేయనున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను,డీలర్లను ఆయన ఆదేశించారు. తదనుగుణంగా రేషన్‌షాపులు ఉదయం,సాయంత్రం తప్పకసమయపాలన పాటించాలని సూచించారు. మూడు నెలల కాలానికి ఒకే సారి పంపిణీ చేస్తున్నందున ప్రతి షాపులో తగినంత స్టాకును నిల్వలు ఉండే విదంగా చర్యలు తీసుకోవాలని సరిపడా స్టాక్ లేని యెడల సత్వరమే సంబందిత అధికారులకు సమాచారం ఇచ్చి తెప్పించుకొనుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే వాహనాలను అధికంగా ఏర్పాటు చేసు కోవాలని తెలిపారు.ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిదంగాసన్నబియ్యంపంపిణీకి శ్రీకారం చుట్టినందున రేషన్‌షాపుల వద్దకు లబ్దిదారులు భారీగా తరలివవచ్చేఅవకాశం ఉందన్నారు.రద్దీని దృష్టిలో పెట్టుకుని త్రాగునీరు,అన్నివసతులు కల్పించి సమస్యలు ఉత్పన్నంకా కుండాప్రణాళికబద్దంగా సిద్దం కావాలన్నారు .ఈ పథకానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున అందుకు తగ్గట్టుగా సన్నబియ్యం పంపిణీలో లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ షాపుల్లో 50 శాతం స్టాక్ ఉన్న సమయంలోనే తిరిగి గోదాముల నుండిసరుకు వచ్చే విదంగా ఆర్డర్ చేయాల న్నారు.మండల్ లెవల్ స్టాక్ పాయింట్(ఎంఎల్ఎస్) పాయింట్‌నుండి రేషన్ షాపులకునిర్దేశించిన సమయంలోపు పూర్తిస్థాయి స్టాక్‌ను చేరవేయడంలో అలసత్వం వహించరాదని స్టేజ్ 1 కాంట్రాక్టర్లకు సూచించారు.నిర్దేశించిన సమయంలోపు (ఎంఎల్ఎస్) స్టాక్ పాయింట్లకు సన్నబియ్యం చేరుటకు చర్యలు తీస ుకోవాలనిస్టేజ్2 కాంట్రాక్టర్లనే ఆదేశించారు. ంషన్‌షాపులకు దిగుమతి అయిన స్టాక్ పంపిణీ చేసిన బియ్యంవివరాలనురోజువారిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదించాలని సంబందిత అధికారులను ఆదేశించారు .రేషన్‌కార్డు ఉన్నలబ్దిదారుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని అన్నార ు.సాంకేతిక సమస్యలు ఏమైనావస్తేవెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు.నిర్లక్ష్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన స్పష్టంచేశారు. అధికారులు,స్టేజ్ 1,2 కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి ఈపంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిప్రజలమన్ననలతో పాటు జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని అదనపు కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో సివిల్ సప్లయ్ డిటిలు శ్రీనయ్య ,శ్రీపాల్,ఏఎస్ఓలు సంధ్య,కళ్యాణ్,రేషన్ షాపుల డీలర్లు,స్టేజ్1,2 కాంట్రాక్టర్లు ు పాల్గొన్నారు.

### దాబా సాక్షిగా డ్రగ్స్ దందా..!
# రూ.3 కోట్లకు పైగా హెరాయిన్ స్వాధీనం




: షాద్‌నగర్ పరిధిలోని సంజుభాయ్ మార్వాడి ధాబా

**నేరాలను అరికట్టేందుకు ఎస్ఓటీ పోలీసులు**
**షాద్‌నగర్ పారిశ్రామిక ప్రాంతంపై మత్తు వలయం**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే30 :**

అక్రమంగా గంజాయి అమ్ముతున్నారా.. ఎస్ఓటీ పోలీసులు రావాల్సిందే.. హెరాయిన్ లాంటి మత్తు మందు రాజ్యమేలుతుందా మళ్లీ వాళ్లు వచ్చి వెలుగులోకి తేవాల్సిందే.. ఎర్ర చందనం స్మగ్లింగ్ కావచ్చు.. నకిలీ విత్తనాల పంచాయతీ కావచ్చు.. సారాయి, గుడుంబా, చివరకు అక్రమ మట్టి దందా, పేకాట అయినా ఏదైనా దానిని రూపుమాపేందుకు సైబరాబాద్ ప్రత్యేక పోలీసులు రావాల్సిందే. మరి మన పోలీసులు ఏం చేస్తున్నారయ్యా అంటే ఉదయం లేస్తే సాయంత్రం దాకా కేసుల పంచాయతీలు.. సివిల్ దందాలలో నిమగ్నమై ఉంటారు.. తమకు సంబంధం లేని కేసుల్లో కేడా తలదూరుస్తూ ఉంటారు. షాద్‌నగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితిపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హైవేకు ఉన్న సంజూబాయ్ మార్వాడిదాబాలో రూ.3 కోట్లకు పైగా విలువైన హెరాయిన్ డ్రగ్స్, నల్లమందు, గంజాయి లభించడంతో షాద్‌నగర్ నియోజకవర్గం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎంతో కాలంగా దర్జాగా సాగుతున్న దందాపై పోలీసు నిఘా ఏమయ్యిందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం మొదటి నుండి మినీ ఇండియాకు ప్రతిరూపం. దేశంలో ఉన్న అనేక రాష్ట్రాల నుండి ప్రజలు ఇక్కడికి జీవనోపాధి కోసం ఇండస్ట్రియల్ ఏరియాకు ఉపాధి కోసం వస్తుంటారు. ఎవరు ఎలాంటి వారో తెలియదు. అనేక రాష్ట్రాల ప్రజలకు ఆవాసమైన ఈ నియోజకవర్గంలో మారణాయుధాలకు సేఫ్ జోన్‌గా ఉందనడంలో కూడా ఆశ్చర్యం లేదు. అదేవిధంగా గంజాయి, డ్రగ్స్ వంటి వ్యాపారాలకు ఇది సేఫ్ జోన్‌గా మారుతుంది. గతంలో అనేక పర్యాయాలు గంజాయి, డ్రగ్స్, నకిలీ విత్తనాలు, తుపాకీలను స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేకపోలేదు. షాద్‌నగర్ శివారులో రాయికల్ టోల్‌గేట్ వద్ద పదిమందికి భోజనాలు పెట్టే సంజూబాయ్ మార్వాడి దాబాలో నిందితుడినుంచి పట్టుబడిన హెరాయిన్ డ్రగ్స్ దందా చూస్తే షాక్‌కు గురికాక తప్పదు. అనేక మత్తు పదార్థాలకు ఆనవాలమైన ఈ ధాబాలో కొంతకాలంగా అక్రమాలకు అడ్డా చేశారు. కానీ ఎస్ఓటీ పోలీసులు వచ్చి ధాబా మీద దాడి చేసి వాటిని స్వాధీనం చేసుకునే దాకా స్థానిక పోలీసులకు కనీస సమాచారం కూడా లేదు. నిత్యం టోల్‌గోట్ పరిధిలోనే విధులు నిర్వహిస్తూ అటు ట్రాఫిక్ పోలీసులు, ఇటు సివిల్ పోలీసులు హల్‌చల్ చేస్తూ ఉంటారు.

కానీ ఏనాడు ధాబాలపై నిఘా పెంచలేదు. ముఖ్యంగా కొందరు ధాబాలు, రెస్టారెంట్లు, హోటళ్లు, ఇతర వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్న వారి వద్ద నెలసరి మామూళ్లు వస్తున్నట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి. అక్రమాలపై నిఘా పెట్టాల్సిన పోలీసులు నిద్రావస్థలో ఉన్నారా అని జనం ప్రశ్నిస్తున్నారు. వీటిని అరికట్టడంలో స్థానిక పోలీసులు ఎందుకు విఫలం చెందుతున్నారో అర్థం కావడం లేదన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఇక్కడి పోలీసులకు సివిల్ తగాదా కేసుల మీద ఉన్న శ్రద్ధ అక్రమ కార్యకలాపాలను నిరోధించడంపై లేదని స్థానికులు గుసగుసలాడుతున్నారు. ఎలాంటి అక్రమాలను ఆపాలన్నా సైబరాబాద్ నుండి ఎస్ఓటీ విభాగం అధికారులు వస్తుండటమే ఇందుకు కారణం.




షాద్‌నగర్ శివారులో స్వాధీనం చేసుకున్న హెరాయిన్ డ్రగ్స్‌తో ఎస్ఓటీ

ఇక మొగిలిగిద్ద పరిధిలో గతంలో ఎర్రచందనం నిల్వలను పట్టుకున్నారు. నకిలీ విత్తనాల భాగోతం వెలుగులోకి వచ్చింది. నకిలీ మద్యం తయారీ కూడా ప్రత్యేక పోలీసు బలగాలు కనుక్కొన్నాయి. అంతెందుకు నేర సామ్రాజ్య మాఫియా లీడర్ నయీమ్ ముఠా షాద్‌నగర్‌లో తిష్ట వేసి అనేక సెటిల్‌మెంట్లు చేసింది. స్థానిక మిలీనియం టౌన్‌షిప్‌లో దాడులు చేసి పట్టుకునే క్రమంలో నయీమ్‌ను ఎన్‌కౌంటర్ చేసిన సంగతి విధితమే. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఈ సంఘటనలో స్థానిక పోలీసులను మినహాయించి అప్పట్లో స్టేట్, డిస్ట్రిక్ట్ పోలీసులు మాత్రమే ఇక్కడికి వచ్చి సీక్రెట్ ఆపరేషన్ నిర్వహించేంత వరకు ఎవరికీ తెలియదు. పారిశ్రామిక వాడలో ఓ పేరుమోసిన మందుల కంపెనీలో ఓ వ్యక్తి గన్ దాచిపెట్టాడు. ఆ గన్ వ్యవహారంలో సదరు కంపెనీ యాజమాన్యం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. ఆ తర్వాత గుట్కా, తదితర అంశాలలో కూడా ఎస్ఓటీ పోలీసులే ఛేదించిన సంఘటనలు ఉన్నాయి. ఎక్కడ ఏం జరిగినా ఎస్ఓటీలదే కీలక పాత్ర. స్థానిక పోలీసులు సివిల్ పంచాయితీలకు పరిమితయ్యారన్న అపవాదును మూటగట్టుకుంటున్నారు.

## నా చావుకు కాంగ్రెస్ నాయకులే కారణం ..

### యాచారంలో వ్యక్తి ఆత్మహత్య





**యాచారం మే 30 ప్రభాత వార్త :**

ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండలంలోని చింతపట్ల గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు దొడ్డి అశోక్ 44 ఇందిరమ్మ ఇల్లు కోసం దర్గా చేసుకున్నాడు మొదటి విడతలో ఇల్లు మంజూరు అయ్యింది ఇల్లు కట్టుకోవడానికి ఇంటి జాగా లేకపోవడంతో నిబంధన ప్రకారం అతని పేరును లిస్ట్ నుండి తొలగించడం జరిగింది.

తనబంధువులను జాగా ఇవ్వాలని కోరాడు. వారు ఇవ్వకపోవడానికి కారణం స్థానిక నాయకులే అని లిస్టు నుండి తన పేరు తీసేశారని తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాటుపడ్డాడు.

మృతుడు ఇందిరమ్మ ఇల్లు రాలేదని కారణంతోనే చనిపోతున్నట్లు తన చేతిపై రాసుకున్నాడు ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు మృతదేహాన్ని గ్రామపంచాయతీ ముందు ఉంచిప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేపడంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది సీఐ నందీశ్వర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చిన గ్రామస్తులుమృతుని బంధువులతో ఆందోళన కొనసాగించారు. మృతుడికి ముగ్గురు కూతురు మృతుడు అశోక్ కు భార్య రజిని ముగ్గురు కుమార్తెలు లిఖిత, లహరి,సుష్మ ఉన్నారు.

లిఖిత, లహరి లో కవల పిల్లలు వీరు ఇటీవల పదవ తరగతి పూర్తి చేసుకుని ఇంటర్మీడియట్ చదవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.

అశోక్ గతంలో వార్డు సభ్యుడిగా పని చేశారు. గ్రామంలో ఎంతోమందికి ఇండ్లు ఇప్పించి తనకు ఇల్లు లేకుండా ప్రజా సమస్యలతో ముందుకు వెళుతున్న తనకే ఇల్లు లేకపోవడంతో తన పిల్లలు ఎదుగుతున్న ఇంట్లో ఉండడానికి ఇబ్బందులు పడుతూ మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాటుపడ్డట్టు స్థానికులు తెలిపారు.

## పేద ప్రజలకు అన్యాయం చేయొద్దు

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

-కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించ నాయకులు

-అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన నాయకులు

**రంగారెడ్డి అర్బన్,మే30,ప్రభాతవార్త:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చిన తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత అసైన్డ్ భూములతో పాటు పట్టా భూములను కూడా లాక్కొని ఫార్మాసిటీకి కట్టబెట్టడం దారుణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో వినతి పత్రం తీసుకోవడానికి ఎవరు బయటకు రాలేదని నిరసన వ్యక్తం చేస్తూ కలెక్టర్ కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ జిల్లాలోని ఉపాధి హామీ కూలి పనులు చేసుకోని కాలం వెళ్లదీసే పేద కూలీలకు ఇవ్వవలసిన డబ్బులు సకాలంలో ఇవ్వకుండా తసారం చేయడం ఏమిటని దీనికి ఎవరి నిరక్ష్యమ్లని నిలదీశారు. వేసవికాలంలో కూలి పని చేసే కూలీలకు కనీసం టెంట్లు వేసి త్రాగునీరు కూడా అందించే పరిస్థితిలో ప్రభుత్వాలు, అధికారులు లేకపోవడం దారుణమని అన్నారు.ఫార్మాసిటీ పేరుతో10200 ఎకరాల అసైన్డ్ భూమి,9133 ఎకరాల పట్టా భూములను తీసుకొని కందుకూరు యాచారం మండలాల్లోని రైతులకు తీరని నష్టం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రీన్ ఫీల్డ్ రోడ్డు కోసం ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ 13 నుండి మీర్ఖాన్పేట్ మీదుగా ఆకుదొడపల్లి వరకు 1004 ఎకరాల భూమిని సేకరించడానికి పూనుకున్నారని, 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని రోడ్డుకు ఇరువైపులా ఎకరాకు 1000 గజాల చొప్పున ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. కందుకూరు మండల కేంద్రంలోని ఇండ్ల స్థలాలకు సర్టిఫికెట్లు ఇచ్చారు కానీ, వారికి ఇంటి స్థలాలు అప్పుజెప్పి ఇండ్లు మంజూరు చేయాలని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి వచ్చిన మాకు జిల్లా యంత్రాంగం కనీసం మా బాధలను ఆలకించకుండా వినతి పత్రాన్ని కూడా తీసుకోవడానికి బయటకి రాకపోవడం శోచనీయమని జాన్ వెస్లీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు న్యాయం చేయకపోతే రానున్న రోజుల్లో మా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకట రాములు, యాదయ్య, జగన్, భాస్కర్, రామచందర్, నరసింహ, జంగయ్య, బుగ్గ రాములు, మరికొంతమంది నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా రామాలయం నాలుగవ వార్షికోత్సవ వేడుకలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న నాయకులు

**కెపిహెచ్బి కాలనీ, మే 30, ప్రభాతవార్త**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శివమ్మ కాలనీలో గల శ్రీ రామాలయం 4వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ముఖ్యఅతిథిలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, రాజేష్ చంద్ర, కాశినాథ్ యాదవ్, ఆలయ చైర్మన్ రామచందర్, కాలనీ అధ్యక్షులు కె.నరసింహులు, సిద్ధయ్య, జి. కృష్ణ, జి.అంజి, నవీన్, గిరి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి, దేశానికి దిశా నిర్దేశం చేసే సత్తా కాంగ్రెస్కే ఉంది : ముప్పిడి గోపాల్



ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ తొలి మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ తదితరులు

**కంటోన్మెంట్, మే 30 ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్బాబు జన్మదిన సందర్భంగా బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ తొలి మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్ శుక్రవారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సందర్భంగా ముప్పిడి గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రానికి, దేశానికి మార్గనిర్దేశం చేయగలిగిన ఏకైక పార్టీ, ప్రభుత్వం కేవలం కాంగ్రెస్సేనని అన్నారు. అహర్నిశలు ప్రజాసేవకే అంకితమైన మంత్రి శ్రీధర్బాబు జన్మదినం అంటే రాష్ట్రానికి పండగరోజని కొనియాడారు. కాంగ్రెస్ నాయకుడు ఉండడం అదృష్టకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కీసర రామలింగేశ్వర స్వామి ట్రస్టు బోర్డు మెంబర్ సురేష్ యాదవ్, గణేష్ దేవాలయం ధర్మకర్త వి. నరేష్, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

## అడ్డగుట్టలో బిజెపిని మరింత బలోపేతం చేయాలి : భరత్ గౌడ్



అడ్డగుట్ట బిజెపి నూతన కమిటీని ప్రకటిస్తున్న మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్,గాజుల సౌందర్య

**అడ్డగుట్ట,మే 30 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో అతిపెద్ద మురికివాడగా పేరొందిన అడ్డగుట్టలో బిజెపిని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు నాయకులు సైనికుల్లా పనిచేయాలని బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షుడు జి.భరత్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం అడ్డగుట్ట డివిజన్ బిజెపి నూతన కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు. అధ్యక్షురాలుగా గాజుల సౌందర్య, ఉపాధ్యక్షులుగా శ్రీధర్, దుర్గా, చిరంజీవి, వసంతా నాయక్, ప్రధాన కార్యదర్శులుగా గంటికాపేట సాయన్న, హరిప్రసాద్, కార్యదర్శులుగా కె.జ్ఞానేశ్వర్, ఆర్.విజయ్ కుమార్, పి.లక్ష్మణ్, ఏ.కళ్యాణ్,కోశాధికారిగా ఎం.మహాలింగం నియమించినట్లు ఆయన తెలిపారు.

## బాలకృష్ణకు ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డును ప్రకటించటం అభినందనీయం : సాయిబాబా

**ముషీరాబాద్, మే 30, ప్రభాతవార్త:** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ చైర్మన్ గా పేద రోగులకు వైద్యం అందించేందుకు క్యాన్సర్ ఆసుపత్రిని ఎంతో అభివృద్ధి చేసి, దేశంలోనే గొప్ప ఆసుపత్రిగా తీర్చిదిద్దిన బాలకృష్ణ సేవా గుణాన్ని గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డును ప్రకటించడం ఎంతో అభినందనీయమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా కొనియాడారు. శుక్రవారం ఎన్టీఆర్ ట్యాంక్బండ్లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు వెండి తెర చిత్ర రంగంలో 50 సంవత్సరాలు నటుడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా రాణించి, తండ్రి ప్రమేయం లేకుండా రాజకీయాలకు అతీతంగా స్వశక్తితో అటు సినీ రంగంలో, ఇటు రాజకీయ రంగంలో రాణిస్తున్న బాలకృష్ణకు ఈ అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నల్లెల కిషోర్, పి.బాలరాజ్గౌడ్ పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి పుస్తె మెట్టెలు బహూకరించిన విష్ణువర్ధన్ రెడ్డి



**కేశంపేట మే 30 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన కీర్తి శేషులు సూరమోని సత్తయ్య,సువర్ణ ల కూతురు మౌనిక వివాహం నిశ్చయమైనది. విషయం తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి స్వగృహంలో మౌనిక తల్లి సువర్ణ కు శుక్రవారం పుస్తె మెట్టెలు అందజేశారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లి పెద్ద మనసుతో పుస్తె మెట్టెలను బహూకరించిన విష్ణువర్ధన్ రెడ్డికి గ్రామస్తులు, పెళ్లి కూతురు కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సురమోని శంకర్, నరేందర్ జీ, చిన్నారెడ్డి,కృష్ణారెడ్డి, కటికే ప్రభాకర్, అబ్బి శ్రీను, పాల్గొన్నారు.

## రైల్ పట్టాలపై ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలి : ఎంపీ ఈటల



రైల్వే అధికారులతో సమావేశమైన ఎంపీ ఈటెల రాజేందర్

**అడ్డగుట్ట,మే 30 ప్రభాతవార్త:** రైల్ పట్టాలు దాటుతుండగా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వాటి నివారణకు శాశ్వత పరిష్కారానికి తగుచర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులను ఆదేశించారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో అత్యధిక రైల్వే లైన్‌లు, రైల్వేస్టేషన్లు ఉన్నాయని, దేశం నలుమూలలకు వెళ్లే రైళ్లు ఈ ప్రాంతాల గుండానే ప్రయాణిస్తున్నాయి. రైల్ పట్టాలు దాటుతూ ప్రతి ఏటా 700 మంది ప్రాణాలు కోల్పోతున్నారని రైల్వే అధికారుల దృష్టికి తెచ్చారు. రైల్ ప్రమాదాల్లో ప్రాణ నష్టం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని రైల్వే అధికారుల దృష్టికి తెచ్చారు. ప్రమాదాలు నివారణకు రైల్వే ట్రాక్ పక్కన పెన్సింగ్ వేయాలని ఎంపీ సూచించారు. వాటి మరమ్మత్తులకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు లేక పోయినా రైల్వే,కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డి.ఆర్.ఎం. బ్రతేష్‌కుమార్ జైన్, ఆర్‌పిఎఫ్. ఎస్.పి.అరోమాసింగ్, సీనియర్ డిసిఎం శఫాలీ, కో–ఆర్డినేటర్ రామారావు, కంటోన్మెంట్ బోర్డు మెంబర్ బానుక నర్మధ,మోండా కారో ప్రేటర్ కొంతం దీపికలు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## గద్దర్ ఫిలిం అవార్డుల ప్రకటనకు వ్యతిరేకంగా ప్రభుత్వ దిష్టిబొమ్మలు దగ్ధం



సమావేశంలో మాట్లాడుతున్న రఫి

**సైఫాబాద్, మే 30 ప్రభాతవార్త:** తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డుల ప్రకటన ఆంధ్ర పెద్దల కనుసన్నల్లో జరిగిందని, దీనికి వ్యతిరేకంగా జూన్ 1వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబోమ్మలను దగ్ధం చేయాలని తెలంగాణ సినిమా వేదిక పిలుపునిచ్చింది. 2014 నుంచి చేసిన అవార్డు ఎంపిక సరైనది కాదని, గద్దర్ పిలిం అవార్డులను వెంటనే రద్దు చేసి మరొక కమిటీ ద్వారా తెలంగాణ సినిమాలకే అవార్డులు ఇవ్వాలని వేదిక డిమాండ్ చేసింది. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక గౌరవ అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్‌రాంరెడ్డి, కన్వీనర్ మోహన్‌బైరాగి, దర్శక, నిర్మాత సయ్యద్ రఫి, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తదితరులు మాట్లాడుతూ ఈ అవార్డుల ఎంపికపై తెలంగాణ కవులు, కళాకారులు, సినిమా రచయితలు, నటులు అందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అల్లు అర్జున్ వల్ల ఒక మహిళ చనిపోయి, ఒక అబ్బాయి ప్రాణప్రాయ స్థితిలో చికిత్స పొందుతున్నారని, పుష్ప–2 సినిమాలో స్మగ్లర్ పాత్ర పోషించిన సంఘ విద్రోహి అల్లు అర్జున్‌కు గద్దర్ అవార్డు ప్రకటించడం సిగ్గు చేటని వారు విమర్శించారు. అలాగే అనేక అవార్డుల ప్రకటనలో చాలా లోపాలు ఉన్నాయని, తక్షణమే రద్దు చేయాలని కోరారు. తెలంగాణ సినిమాలకు జరుగుతున్న అన్యాయాలపై తక్షణమే సిఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని, లేకపోతే తగిన గుణపాఠం చెపుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రముఖులు స్కైబాబా, మురళీధర్‌దేశ్‌పాండే, అరుణ, శ్రవణ్‌గౌడ్, రవి, హరి, సుజి, ప్రసాద్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇవ్వాలి

**-మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్**

**చిక్కడపల్లి, మే 30 ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్‌వెంకటస్వామి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్ డిమాండ్ చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు చేసి పార్టీ అధికారం రావడానికి వారిలో మాజీ కేంద్ర మంత్రి జి వెంకట స్వామి కుటుంబం ముందు వరసలో ఉన్నదని, స్వాతంత్రం వచ్చిన కాలం నుండి కాంగ్రెస్ పార్టీలో కాకా జి వెంకటస్వామి క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ అనేకసార్లు పార్లమెంటు సభ్యులుగా పని చేశారని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయదంలో వెంకటస్వామి అహర్నిశలు కష్టపడి పార్టీకి అండదండగా ఉన్నారని డాక్టర్ వివేక్ సేవలను మంత్రివర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిడ్ల పరంజ్యోతి రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతొట్టి కాంతయ్య, జాతీయ ఉపాధ్యక్షులు బండి అశోక్, మంచాల వెంకటస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర్ల జానయ్య, రాష్ట్ర కార్యదర్శులు దాసరి దేవయ్య, బేగరీ శివరాజ్ ,మాల మహానాడు తెలంగాణ వివిధ జిల్లాల అధ్యక్షులు బొయిల్ అఖిల్, సామరాజు, మన్నె కృష్ణయ్య, దండు రాజు, రత్నయ్య, దేవిదాస్, రాములు, బేకరీ గాలయ్య, బాబురావు గుంతెటి వీరభద్రం, పల్ల రాజశేఖర్, కట్ట దుర్గ ప్రసాద్, సంద యాదయ్య, బండ వరప్రసాదరావు, కంచి సత్యం, బొల్లు సత్యనారాయణ, గుమ్మడి కనకరాజు, కంచి మధు, గాదరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేలతో పాటు , కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేశారు.

## యూనివర్సిటీలో దారులు మూసి ఇబ్బందులు సృష్టిస్తున్నారు

**-వెంటనే మూసివేసిన గేట్‌లు తెరవాలని గ్రామస్థుల డిమాండ్**
**-విసి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు**
**-ఎమ్మెల్యేను కలిసిన ప్రేమావతి పేట్ గ్రామస్తులు**



**అత్తాపూర్ మే30,ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ప్రధాన గేట్‌లు మూసివేసి ఇబ్బందులు కలిగిస్తున్నారని ప్రేమావతి పేట్ గ్రామస్తులు అఖిలపక్షం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసి సమస్యను వివరించారు. కక్షపూరితంగా గ్రామానికి చెందిన వారిని సెక్రరిటీ సిబ్బంది అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వి.సి.ఆల్డాస్ జానయ్య ఆదేశాలను వెంటనే రద్దు చేసి గ్రామస్థులకు రాకపోకల అనుమతి ఇప్పించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....గ్రామంలోని ప్రధాన దేవాలయాలు యూనివర్సిటీ ప్రాంగణంలోనే ఉన్నాయని ,వ్యక్తిగతంగా హిందువు అయిన వి.సి. ఆయొక్క దేవాలయాలకు వెళ్లకుండా రోడ్ లను మూసివేయడం హేయమైన చర్య అన్ని గ్రామ అఖిలపక్షం నేతలు ఎమ్మెల్యేతో వాపోయారు.వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని మన దేశం లోనే పరిశోధనలో మొదటి స్థానంలో నిలపెట్టే దిశగా అడుగులు వేయాల్సింది పోయి ఆయన వచ్చాక విశ్వవిద్యాలయానికి భూములు ఇచ్చిన వారినే టార్గెట్ చేసి రాకపోకలకు ఇబ్బందులు పెడుతున్నారని ఆయన కూడా ఇదే విశ్వవిద్యాలయంలో చదువుకొని ఈరోజు వి.సి స్థాయికి ఎదిగారని భూములు కోల్పోయిన గ్రామస్థులనే ఈరోజు యూనివర్సిటీ గుండా పోనియ్యకుండ ఒక నియంతలాగా చేస్తూ ఆ గ్రామస్థులపైన నే పోలీస్ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంటనే స్పందించి విసి తో ఫోన్ లో మాట్లాడి గ్రామస్థుల పక్షాన మాట్లాడటం జరిగింది వెంటనే రోడ్డు మార్గాని గతంలో లాగనే ఉదయం వెళ్లలో తెరిచి ఉంచాలని గ్రామస్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని ఆదేశించారు. గ్రామ ప్రజల పక్షాన విసి తో మాట్లాడిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో దయానంద్ , ధనుంజయ్,గోల్కొండ రాజు కుమార్,ఎడ్లకాడి సూర్యం,పి.మల్లేష్ యాదవ్, మజ్జిగ నర్సింహా యాదవ్,మధుసూదన్ రెడ్డి, రవీందర్ ముదిరాజ్, బి.ఆర్.సుమన్,గుంటి సురేష్,అవునూరి బాబురావు, గోల్కొండ ఉపేందర్, భవానిదాస్,విశ్వనాథ్, విజయ్,హరినాథ్ గాండే,మహేష్ రజక, రామస్వామి, గోపి, గోల్కొండ సామెల్,గోపయ్య, భాస్కర్,గోల్కొండ శ్రీహరి,గౌతమ్, జనార్దన్,సోలమన్,ఎరుకలి రాజలింగం ,గోల్కొండ శంకరయ్య,నడికూడ యాదయ్య, సాయి, నరేష్,శ్రీశైలం,రాజి రెడ్డి, అక్షయ్,బెంజమేన్,కావ్యగూడెం దేవేందర్,ఎడ్లకాడి సరస్వతి,మంకాల శారద, ఇందిరా, మణెమ్మ,అంశమ్మా,సక్కుబాయ్,తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలులో సర్కారు విఫలం : శుభప్రద్ పటేల్

**తాండూరు టౌన్ మే30,ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా వికారాబాద్ లో అన్నదాతలు అరి గోస పడుతున్నారని బీసీ కమిషన్ మాజీ సభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శుభప్రద్ పటేల్ మండిపడ్డారు. తాండూర్ నియోజకవర్గం యాలాల మండలం జుంటుపల్లి గ్రామంలో గ్రామంలో ఆయన పర్యటించి వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ యాసంగిలో వరి పంట దిగుబడి ఆశాజనకంగా ఉన్నా.. ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అరకొర కొనుగోలు కేంద్రాలు సక్రమంగా కొనసాగడం లేదని తప్పు పట్టారు. కష్టించి పంటను పండించి..తేమ శాతం లేకుండా చేసేందుకు కల్లాల్లో ఆరబెట్టి స్థానికంగా ఉన్న కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి తీసుకెళ్లామంటే..అక్కడి సిబ్బంది సరిపడా గన్నీ బ్యాగు లు లేవని.. అవి వచ్చిన తర్వాతే ఇస్తామని.. అప్పటివరకు ధాన్యాన్ని కొనుగోలు చేయమని అధికారులు అనడం సరికాదన్నారు. మరోవైపు అకాల వర్షాలు అన్నదాతను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఉదయం వరకు ధాన్యాన్ని ఆరబెట్టగా.. సాయం త్రం సమయంలో వర్షం కురిసి తడిసిపోతుండడంతో అన్నదాత పరిస్థితి ఆందోళనక రంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ఆయన రైతుల పక్షాన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డిది కేవలం రివ్యూలు తప్ప.. ఆచరణలో ఏమీ లేదన్నారు. ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిది ఒక తీరు.. మంత్రులది మరో తీరు అన్నారు. సీఎం పక్క నియోజకవర్గంలోనే తీరు ఉంటే.. రాష్ట్రవ్యాప్తంగా తీరు ఎలా ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందని ఆయన అన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం.. కల్లాల వద్ద పడిగాపులు.. అధికారులు ఎప్పుడు వస్తారో తెలియదు.. ఎప్పుడు ధాన్యం తరలిస్తారో తెలియనీ పరిస్థితి ఉందన్నారు. కల్లాలోనే మొలకెత్తుతున్న ధాన్యం కుప్పలు.. రైతుల గుండెల్లో కన్నీరు.. తుడిచేదెవరని ఆయన ప్రభుత్వానికి ప్రశ్నించారు. రైతు ఏడ్చిన రాజ్యం..ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడినట్లు చరిత్రలో లేదనీ ఆయన గుర్తు చేశారు. బోనస్, మద్దతు ధరకు ఆశపడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెస్తే తడిసి ముద్దయి మొలకెత్తడంతో రైతులు కన్నీటిపర్యంతమవుతున్నారని శుభప్రత్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కాంటాలు పెట్టకపోవడంతో వర్షాలకు తడిసి మొలకెత్తడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ధాన్యం తూకంలో కోత విధించొద్దని ఆయన కోరారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమ వడ్లను సరైన ధరకి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తా ప్రభుత్వానికి శుభప్రద్ పటేల్ ఘాటుగా హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగంలోబడి పనిచేయాలి : జె.బి.రాజు



వదవి విరమణ చేసిన టిజిఎస్ఆర్టిసి ఎస్సీఎస్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఆర్టీసి డ్రైవర్ గడ్డం శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న విశ్రాంత ఐఎఎస్ అధికారి జె.బి.రాజు తదితరులు

**చిక్కడపల్లి, మే 30 ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విశ్రాంత ఐఎఎస్ అధికారి జె.బి.రాజు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టిజిఎస్ఆర్టిసి ఎస్సీఎస్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఆర్టీసి డ్రైవర్ గడ్డం శ్రీనివాస్ పదవి విరమణ సభ శుక్రవారం బాగ్‌లింగంపల్లి వివిఎస్టీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా జెబి.రాజు మాట్లాడుతూ నేడు అన్నివర్గాల ప్రజలు భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ వల్లనే సముచిత న్యాయం లభిస్తోందని అన్నారు. అంబేద్కర్ లేకపోతే బ్రతుకులు ప్రశ్నార్థకంగా మారేవన్నారు. ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు వెంకన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించడానికి ముందుకు రావాలని, చదువులేకపోతే జీవితం లేదన్నారు. దీంతో పాటు సమాజాభ్యుదయానికి ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలన్నారు. గత ముదు దశాబ్దాలకుపైగా గడ్డం శ్రీనివాస్ ఎస్సీఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం, వారి సమస్యల సాధనకు విశేషంగా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఓఈ, పి అండ్ ఎఎం) మునిశేఖర్, ఆర్టీసి సిపిఎం ఉషాదేవి, విశ్రాంత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఎ) కృష్ణకాంత్, రీజనల్ మేనేజర్ శ్రీధర్, ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.కృష్ణ, చీఫ్ అడ్వైజర్ పి.సుభాష్, మహిళా నాయకురాలు చంద్రకళ, రాష్ట్ర నాయకులు కె.అంబరీష్, కె.సత్యనారాయణ, ఎం. శేఖరయ్య, సి.విజయారావు, వెంకటేశ్, ఎస్సీఎస్టీ ఎంప్లాయిస్ వర్కర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సూర్యకళ, భూపతి రాహుల్‌దేవ్, భూపతి కల్పనతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల నుంచి ప్రతినిధులు హాజరై గత మూడున్నర దశాబ్దాలుగా ఆర్టీసి సంస్థ అభివృద్ధితో పాటు ఉద్యోగులకు విశేషంగా సేవలందించిన గడ్డం శ్రీనివాస్ సేవలను కొనియాడుతూ ప్రశంసించారు. అనంతరం ఘనంగా సత్కరించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

**-బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం**



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గుజ్జసత్యం, రాపోలు జ్ఞానేశ్వర్, పెద్ది జగదీష్ తదితరులు

**హైదరాబాద్, మే 30,ప్రభాతవార్త:**

తెలంగాణ తొలి మలిదశ ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి పెద్ది జగదీష్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి గుజ్జసత్యం ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ట్యాంక్ బండ్ మీద ఉన్న బాపూజీ విగ్రహం వద్ద ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1969 సంవత్సరంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి తట్టుకోలేక క్యాబినెట్ మంత్రి పదవిని తృణప్రాయంగా భావించి రాజీనామా సమర్పించిన గొప్ప త్యాగమూర్తి బాపూజీ అన్నారు. నాడు మొదలైన తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి పలు దఫాలుగా ఉద్యమాన్ని నడిపిస్తూ అందరికీ మార్గనిర్దేశం చేశారని తెలిపారు. 2001 సంవత్సరంలో మొదలైన మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన నివాసం జలదృశ్యంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఇచ్చి తన సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడన్నారు. 97 సంవత్సరాల వయసులో కూడా ఢిల్లీలో నిరాహార దీక్ష కొనసాగించి తెలంగాణ పట్ల తన నిబద్ధతను చాటిన గొప్ప పోరాట యోధుడని తెలిపారు. ఈసందర్భంగా ట్యాంక్‌బండ్‌పై జరిగే కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు రఘురాం, యాదగిరి, చంద్రమోహన్, రాజునేత, నరేందర్‌నేత తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌లతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కెపిహెచ్బి కాలనీ, మే 30, ప్రభాతవార్త**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ కార్పొరేటర్‌లతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఎంతో వేదిస్తున్నారని వీరి అరాచకాలకు ప్రజలు బలి అవుతున్నారని వారికి అండగా ఉండాలని తెలిపారు. బిఆర్ఎస్ పరిపాలనలో కెసిఆర్ నాయకత్వంలో ఎప్పుడు కూడా ఇలాంటి అరాచకాలు జరగలేదని అన్నారు. తమ పార్టీ నిరుపేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈపాటికే ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసుగెత్తి పోయారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దమ్ నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, పగడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాలు ఉత్సవాలు జరుపుకోవాలి : నిరంజన్



తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ కు మొక్కను అందజేస్తున్న గోల్కొండ జగదాంబికా దేవాలయ కమిటీ సభ్యులు

**మెహదీపట్నం, మే 30, ప్రభాతవార్త :**

చారిత్రాత్మకమైన గోల్కొండ బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ కోరారు. ఆషాడ మాస బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. గోల్కొండ జగదాంబికా దేవాలయ చైర్మన్ కె.చంటిబాబు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం జి నిరంజన్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని, బోనాల ఉత్సవాలను ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి భావంతో నిర్వహించేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఆయనను కలిసిన వారిలో దేవాలయ కమిటీ సభ్యులు నాగులపల్లి శ్రీకాంత్, ఏ సంతోష్ గౌడ్, ప్రదీప్ కుమార్ ఆకుల, డి.అనిత, జోగి యాదగిరిలు ఉన్నారు.

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఎక్కిన తెలంగాణ డాక్టర్లు..



జాతీజ జెండాను ఆవిష్కరించిన డాక్టర్లు

**కెపిహెచ్‌బి కాలనీ, మే 30, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం కూకట్పల్లికి చెందిన పదిమంది డాక్టర్లతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీ రెడ్డి తన డాక్టర్ల బృందంతో కలిసి నేపాల్ దేశం నుండి ట్రెక్కింగ్ చేస్తూ ఎవరెస్టు బేస్ క్యాంప్ చేరుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ ఎవరెస్టు డేను పురస్కరించుకొని నేల మట్టం నుండి ఎవరెస్టు బేస్ క్యాంప్ 5364 మీటర్లు ఎక్కగా అక్కడి నుండి కాలపత్తర్ 5555 మీటర్ల ఎత్తు ఎక్కామని తెలిపారు. ఎవరెస్టు డే సందర్భంగా చేరుకున్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎవరెస్టు శిఖరం ఎక్కే బేస్ క్యాంప్ వద్ద జాతీయ జెండాను ఎగరవేసేందుకు అక్కడకు చేరుకున్నట్లు ఫోన్ లైన్లో తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేదర్ వంశీధర్, డాక్టర్ ప్రదీప్ రెడ్డీ, డాక్టర్ కమలాకర్, డాక్టర్ పవన్, డాక్టర్ రమేష్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ శివ, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్లు



జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసిన కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్,అమృత, పద్మా వెంకటరెడ్డి,కన్నె ఉమారమేష్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:**

అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలువురు కార్పొరేటర్లు శుక్రవారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నియోజకవర్గంలోని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మ వెంకటరెడ్డి, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్‌లు జోనల్ కమిషనర్‌ను కలుసుకున్నారు. వచ్చే వర్షాకాలం దృష్ట్యా డివిజన్లో సిసి రోడ్లు, స్ట్రీట్ లైట్లు, నాలల పూడిక తీత తదితర సమస్యలను ఆయనకు వివరించారు. క్లీన్ అండ్ గ్రీన్, చేపడుతున్న పనుల్లో నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు జోనల్ కమిషనర్ రవికిరణ్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## దోభీఘాట్ ఈదమ్మతల్లి దేవాలయం సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తా

**-గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్**



పనులను పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, మే 30 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని దోభీఘాట్ ఈదమ్మతల్లి దేవాలయం సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. శుక్రవారం శ్రీ ఈదమ్మా తల్లి దేవాలయం పునర్నిర్మాణం లో భాగంగా దోభీఘాట్ బస్తివాసుల కోరిక మేరకు కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ పునర్నిర్మాణ పనులను బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్‌తో కలిసి పరిశీలించారు. దేవాలయానికి అవసరమైన ఫ్లోరింగ్, గ్రైనేట్ స్టోన్, టైల్స్ తదితర అభివృద్ధి చేయడంతో పాటు లేబర్ వ్యవస్థను పూర్తిగా కార్పొరేటర్ అందచేసారు. డివిజన్‌లో దేవాలయాల పునర్నిర్మాణాలు, అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందచేయడం, ఆలయాల అభివృద్ధిలో భాగస్వాములం కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, బిజెపి ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం. ఉమేష్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, సత్తి రెడ్డి, శివ కుమార్, ఆనంద్ రావు,జ్ఞానేశ్వర్,మరియు బస్తి వాసులు నగేష్, వెంకటేష్,మల్లికార్జున్,సాయికిరణ్,సురేష్,రమేష్,విష్ణు, లక్ష్మీ, పూజిత,సత్యనారాయణ పాల్గొన్నారు.



పీస్ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న సిఐ చంద్రశేఖర్‌రెడ్డి

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**కంగ్టి, మే 30, ప్రభాతవార్త:** పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సిఐ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం కంగ్టిలోని పోలీసు ఠాణాలో ఆయా గ్రామాల ప్రజలతో కలిసి పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో రానున్న బక్రీద్ పండగను ప్రశాంత వాతారణంలో జరుపుకోవాలని సూచించారు. పక్షం రోజులుగా వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలు నిండి పోయాయని, తమ పిల్లలు చెరవుల వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం కురుస్తున్న తరుణంలో ప్రజలు విద్యుత్ స్థంభాల వద్ద, చెట్ల కొంద ఉండకూడదని వివరించారు. రైతులకు ఫర్టిలైజర్ డీలర్లు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలని సూచించారు. కంపెనీలకు సంబంధించిన పీసీలు తమ వద్ద అందుబాటులో పెట్టుకోవాలన్నారు. ఫర్టిలైజర్ దుకాణాలను వ్యవసాయ అధికారులతో పాటు పోలీసులు సైతం తనిఖీలు నిర్వహిస్తారన్నారు.

## గోరక్ష చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి



ఎస్ఐ క్రాంతికుమార్‌కు వినతిపత్రం అందచేస్తున్న భజంగదళ్ బాధ్యులు

**చౌటకూరు, మే 30, ప్రభాతవార్త:** గోరక్ష చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ పల్లె ప్రభుకుమార్‌గౌడ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం పుల్‌కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్‌కు వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని తాడ్దానిపల్లి గ్రామ శివారులో టోల్ ప్లాజా వద్ద ప్రత్యేకంగా చెక్‌పోస్టును ఏర్పాటు చేయాలన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి గోవులను అక్రమంగా రాత్రి వేళ్లలో తరలిస్తున్నారని పేర్కొన్నారు. గోవులు అక్రమంగా రవాణా కాకుండా చెక్‌పోస్టును ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జోగిపేట ప్రచండ సంయోజక్ మనోహర్‌గౌడ్, మండల గోరక్ష సంయోజక్ చంద్రశేఖర్, విశ్వహిందు పరిషత్ పుల్‌కల్ మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, నాయకులు రాజు, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ రఘు



కమిషనర్ రఘు సన్మానిస్తున్న కావలి ఐలేష్

**గుమ్మడిదల మే 30(ప్రభాతవార్త) :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధి అన్నారంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి విడతల్లో మంజూరైన లబ్ధిదారుని ఖాళీస్థలంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రఘు కొబ్బరి కాయకొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో సంగీతనాయక్, బిజెపి మండల అధ్యక్షుడు కావలి ఐలేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, బొంతపల్లి ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, అన్నారం మాజీ సర్పంచ్ గోకర్ జయశంకర్ గౌడ్, మాజీ పంచాయతీ సభ్యులు దర్గా బిక్షపతి, తాళ్ల నరసింహ, ఎరుకలి నాగేష్, పల్నాటి సత్యనారాయణ, సాయికుమార్, డి.దశరథ, భానుచందర్, కాళిదాస్, మున్సిపల్ సిబ్బంది సాయికుమార్, బైండ్ల షామిలి, మంజుల, మహేష్‌కుమార్, ఎర్రోళ్ల నర్సింహ కొమ్ము యాదగిరికెసిఆర్ కాలనీవాసులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన టిజి ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



వెంకటాపూర్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న టిజి ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట, మే 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం టిజి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి భూమి పూజాకార్యక్రమాలు నిర్వహించి ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు 288 మందిని అర్హులుగా గుర్తించామని, మంజూరైన 60 ఇండ్ల నిర్మాణాలను లబ్దిదారులు శుక్రారం ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్‌రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి సోమేశ్‌కుమార్, గృహ నిర్మాణ శాఖ డీఈ మాధవరెడ్డి, ఏఈ రేష్మ, ఎంపిడిఓ లక్ష్మీ, మాజీ ఎంపిటిసి ఒగ్గు శ్రీనివాస్, పంచాయతీకార్యదర్శి ఇమ్రాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు ఎస్ నర్సింలు, ప్రభు, లబ్దిదారులు పెద్దగొల్ల నర్సమ్మ, ప్రమీల, అవివేల నాగమణి, గ్రామ ప్రముఖులు యండి ఖలీల్, బి అశోక్, డి పోచన్న, జి కుమార్, కె హరికాంత్, బి ప్రేమానందం, డి నర్సింలు, ఎం సురేష్, ఎం రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ల రద్దుకు కార్మికులు, ఉద్యోగులు ఐక్యతతో పోరాడాలి

### సిఐటియు నేత అమ్ముల బాల్‌నర్సయ్య

**కొండపాక, మే 30, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం కార్మికుల పొట్టగొట్టడానికి ప్రయత్నిస్తు నాలుగు లెబర్ కోడ్‌లను తేవడానికి ప్రయత్నిస్తుందని సిఐటియు నాయకుడు అమ్ముల బాల్‌నర్సయ్య అన్నారు. శుక్రవారం సిఐటియు ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా రవీంద్రనగర్‌లో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సిఐటియు 1970లో ఏర్పాటై అంచలంచాలుగా ఎదుగుతూ దేశా వ్యాప్తంగా అతిపెద్ద సంఘంగా కొనసాగుతుందన్నారు. కార్మికుల ఐక్యత కోసం, కార్మికులకు అండగా ఉంటు కార్మికుల స్థితిగతులపై చర్చిస్తూ ముందుకు సాగుతు వారి సమస్యల పరిష్కరమే ద్యేయంగా పని చేస్తుందన్నారు. లెబర్ కోడ్ ల రద్దు కోసం సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ఉద్యోగస్తులు ఐక్యతతో పోరాటాలకు సిద్దం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నర్సింలు, శ్రీనివాస్, నారాయణ, రాజు, నరిసిములు, కనకచారి పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత

**అమీన్ పూర్, మే 30 ప్రభాతవార్త :** అమీన్‌పూర్‌లోని సర్వే నంబర్ 947లో చేపట్టిన పది అక్రమ భవన నిర్మాణాలపై అధికారులు ఉక్కుపాదం మోపారు. నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేపట్టామని అధికారులు చెబుతుంటే ఇప్పటివరకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని బాధితులు చెబుతున్నారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని శెట్టికుంట ఊబకుంట చెరువు సర్వే నంబర్ 947 ఎఫ్ టీ ఎల్ పరిధిలో నిర్మించిన భవనాలతో పాటు ఇప్పుడిప్పుడే నిర్మిస్తున్న నిర్మాణాలపై అమీన్ పూర్ రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసుల సహకారంతో పదికి పైగా భవనాలను జేసీబీల సహాయంతో కూల్చివేతలు చేపట్టారు. అమీన్ పూర్ నూతన తహసీల్దార్‌గా వచ్చిన వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కూల్చివేతలు చేపట్టారు. ప్రస్తుత మాజీ సర్పంచ్ ఎఫ్ టీ ఎల్ లో 200 గజాలకు పైగా నిర్మించిన భవనంతోపాటు మరికొంత మంది బాధితుల



జెసిబితో జి+1 ఇంటిని నేలమట్టం చేస్తున్న దృశ్యం

భవనాలను నేలమట్టం చేశారు. ఎఫ్‌టీఎల్ లో 50 వరకు భవనాలు నిర్మించి ఉన్నాయని వాటిపైనా త్వరలోనే చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని బాధితులు అధికారులను ప్రశ్నిస్తుండగా ఇది వరకే నోటీసులు ఇచ్చామని అధికారులు చెబుతున్నారు. చెరువులను పరిరక్షించడంతో పాటు ఎఫ్‌టీఎల్ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా కూల్చివేతలు తప్పవని తహశీల్దార్ వెంకటేష్ హెచ్చరిస్తున్నారు.



మాట్లాడుతున్న అందె అశోక్

## సిపిఐ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

### పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్

**చేర్యాల, మే 30, ప్రభాతవార్త :** సిపిఐ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ముస్త్యాల గ్రామంలో సిపిఐ 10వ మహాసభలు నిర్వహించగా చేర్యాల స్వామిదాస్ అధ్యక్షతనలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అశోక్ తెలిపారు. గ్రామ కార్యదర్శిగా మన్నెపల్లి కిష్టయ్య, సహాయ కార్యదర్శులుగా గూడెపు పెంటయ్య, మేకల రజిత, కోశాధికారిగా చేర్యాల స్వామిదాస్, కార్యవర్గ సభ్యులుగా గూడెపు సంతోష, ఈరి శ్రీనివాస్, కర్రె సత్తయ్య, మేకల యాదయ్య, పండుగ నాగయ్య, కొంగరి ప్రతాప్, చేర్యాల బాలయ్య, చిగురు రాకేష్, చిగురు ఎల్లవ్వలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగలి యాదగిరి, నంగి కనకయ్య, గూడెపు సుదర్శన్, నంగి సత్తయ్య, కేసిరెడ్డి బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలి : సిఐ



మాట్లాడుతున్న సిఐ శ్రీను

**చేర్యాల, మే 30, ప్రభాతవార్త :** ప్రశాంతమైన వాతావరణంలో బక్రీద్ పండుగను నిర్వహించాలని సిఐ.శ్రీను, ఎస్సై నీరేష్ తెలిపారు. శుక్రవారం పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల పెద్ద మనుషులతో పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవులను అక్రమ రవాణా చేయకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. గోవులను గోనుగోలు చేసినప్పుడు ఎవరైన సరే రసీదు తప్పకుండా తీసుకోవాలన్నారు. చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకున్న, శాంతి భద్రతల మధ్య పండుగను జరుపుకోవాలని వారు సూచించారు.

## ఓపెన్‌మైండ్ స్కూల్‌లో ముగిసిన వేసవి శిబిరాలు



వేసవి శిబిరాల ముగింపులో పాల్గొన్న ఏడిపి ఎండి విజయ వేములపల్లి

**రామచంద్రాపురం, మే 30, ప్రభాతవార్త:** నాలుగు వారాలుగా తెల్లాపూర్ లోని బిల్లా ఓపెన్ మైండ్ స్కూల్‌లో తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వేవసిశిబిరాలు శుక్రవారం ముగిసాయి. ముగింపు సమావేశానికి ఏడిపి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విజయ వేములపల్లి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పేద విద్యార్థులు ఎదగాలంటే డబ్బు అడ్డంగా మారకుండా ఉండేందుకు వేసవి శిబిరాలు దోహదపతాయన్నారు. శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. వేసవి శిబిరంలో తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థులు పాల్గొని శిక్షణ అందుకున్నారు. ఆయా గేటెడ్ కమ్యూనిటీల నుంచి 50 మందికిపైగా విద్యార్థులు వలంటీర్‌గా సేవలు అందించారు. కార్యక్రమంలో కల్నోల్ ప్రవీణ్, నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర గారి రమణ, తేన కవచ్ కన్వీనర్ కవిత, తేన కార్యనిర్వాహక సభ్యులు మదన్మోహన్, రవి, రమణ, రామూర్తి, విజయ్, దామోదరన్, అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాకు భూములు ఇవ్వాల్సిందే

**సిర్గాపూర్, మే 30, ప్రభాతవార్త:** ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు తాము ఇచ్చిన అసైన్డ్ భూముల స్థానంలో మరోచోట తమకు వ్యవసాయ భూములు ఇవాల్సిందే అని మండల పరిధిలోని వాసర్‌వాలు తండా రైతులు శుక్రవారం ఆందోళనకు దిగారు. పాఠశాల పనులను ప్రారంభించేందుకు కాంట్రాక్టర్‌లు చేరుకోగా తండావాసులు కాంట్రాక్టర్‌లను అడ్డుకున్నారు. 12 మంది రైతులము 25 ఎకరాల భూమిని పాఠశాల నిర్మాణానికి అందచేశామని, మరోచోట భూమిని ఇప్పిస్తామని చెప్పిన పాలకులు ఇప్పుడు మాటమార్చడం సరికాదన్నారు. వ్యవసాయమే జీవనాధారమని, తమకు భూములు ఇవ్వకుండా ఉంటే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గతంలో పాలకులు చేసిన హామి మేరకు తమకు ఇతర చోట భములు కేటాయించాలని రైతులు పేర్కొన్నారు.



విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

## ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య

**చిన్నశంకరంపేట, మే 30, ప్రభాతవార్త:** తల్లితండ్రులందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని చిన్నశంకరంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా రాథోడ్ అన్నారు. శుక్రవారం నాడు చిన్నశంకరంపేట పట్టణంలో ప్రధానోపాధ్యాయులు దీప్లా, శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన బడిబాట సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, ఉచితంగా ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌళిక వసతుల కల్పన ఉంటుందని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చిన్నశంకరంపేట, మే 30, ప్రభాతవార్త: మండల పరిధి గవ్వలపల్లి నడిమిడి తండాలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కాట్రోత్ రవిందర్ మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి 5వేల రుపాయల ఆర్థిక సహాయాన్ని పంపగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం నాడు బాధిత కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గోపాల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి రెవెన్యూ సదస్సులు

**చిన్నశంకరంపేట, మే 30, ప్రభాతవార్త:** భూసమస్యల పరిష్కారమే ధ్యేయ గా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ అబ్దుల్ మన్నన్ తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ భూభారతిపై రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు జూన్ 3వ తేది నుండి 20వ తేదివరకు ఆయా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు సందేహాలను, సమస్యలను సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

**చిన్నశంకరంపేట, మే 30, ప్రభాతవార్త:** మండల పరిధి కామారం గ్రామంలో నేడు(శనివారం) ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సానీక్ష ఫౌండేషన్ బృందం, మాజీ సర్పంచి హేమలత తెలిపారు. గ్రామంలో మల్లారెడ్డి ఆసుపత్రి సహకారంతో సానీక్ష ఫౌండేషన్ బృందం, మాజీ సర్పంచి హేమలత ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించ బడుతుందని, కీళ్ల నొప్పులు, గుండె సంబంధిత సమస్యలు, షుగర్, బిపి, తదితర సమస్యలతో బాధపడుతున్నవారికి ఉచితంగా చికిత్స నిర్వహించి మందులు అందిస్తారని తెలిపారు. గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నాగల్‌గిద్దలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

### -కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గణపతి

**నాగల్‌గిద్ద, మే 30, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గణపతి కోరారు. శుక్రవారం నాగల్‌గిద్దలో గణపతి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు తయారవుతున్న అభ్యర్థులకు గ్రంథాలయం అందుబాటులోలేక, కోచింగ్ తీసుకునేందుకు పట్టణాలకు వెళ్లే ఆర్థికస్తోమత లేక ఫలితాలు సాధించలేకపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తే మండల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని, అందుకు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయుల బడిబాట

**టేక్మాల్, మే 30, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులను పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు పునాదివేయాలని కుసంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అశోక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని తప్పకుండా చదువుకోవాలని, పాఠశాలకు విద్యార్థులను క్రమం తప్పకుండా పంపాలని కోరారు. అలాగే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాలలో పాల్గొని విద్యార్థుల అభివృద్ధికి అందించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, మురళి సుభాష్ సిఆర్పి మొగులయ్య పాల్గొన్నారు.



ప్రభుత్వ బడిలో చదివిన విద్యార్థుల ప్రతిభను చూపిస్తున్న దృశ్యం

# ఘనంగా ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట

**కొండపాక, మే 30, ప్రభాతవార్త :** కుకునూరుపల్లిలో గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో పునర్‌నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయంలో రేణుక ఎల్లమ్మతల్లి సహిత జమదగ్ని మహర్షి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు రాంపూర్ పీఠాధిపతి మధవానంద సరస్వతిస్వామి పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం రేణుక ఎల్లమ్మతల్లి కల్యాణం వేదమంత్రోచ్చారణలతో కనులవిందుగా జరిగింది. ఈసందర్భంగా అమ్మవారికి భక్తులు ఒడి బియ్యం సమర్పించారు. మహిళలు ఎల్లమ్మతల్లికి భక్తిశ్రద్దలతో సమర్పించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి, బిఆర్ఎస్ గజ్వేల్ నియోకజకవర్గం ఇన్‌చార్జి ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్, కొండపాక ఎంపిసి చైర్మన్‌లు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వివిధపార్టీల నాయకులు, గౌడ కులసంఘం నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఎల్లమ్మతల్లి జమదగ్ని విగ్రమ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

రేణుక ఎల్లమ్మ జమదగ్ని విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం అనంతరం మాధవనంద సరస్వతి స్వామి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. ప్రతి వ్యక్తిలో భగవంతున్ని చూస్తు భక్తిభావం పెంచాలన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు

### -స్వరాజ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ అమీనా బేగం

**కంగ్టి, మే 30, ప్రభాతవార్త:** మహిళలు ఉచితంగా కుట్టులో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందవచ్చని స్వరాజ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ అమీనాబేగం అన్నారు. శనివారం మల్లేపల్లిలో మహిళలకు ఉచిత కుట్ట శిక్షణ కేంద్రాన్ని అమీనాబేగం ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో ఒక ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తామన్నారు. మహిళలకు నెలరోజులుపాటు ఉచితంగా కట్టుతో పాటు డిజిటల్ అవర్‌నెస్, సైబర్ నేరాలపైనా శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధృవపత్రాలు అందిండంతో పాటు సబ్సిడీపై కుట్టుమిషన్లు అందచేస్తామని చెప్పారు. ఆసక్తిగల మహిళలు 7842853050లో అమీనా బేగంను సంప్రదించాలన్నారు. గ్రామ స్వరాజ్ సంస్థ ప్రెసిడెంట్ డాక్టర్ ఏప్పుల సుధాకర్ మాట్లాడుతూ మహిళలు ఉచిత కుట్టు శిక్షణను సద్విని యోగం చేసుకోవాలనానరు. మండలఆల కో-ఆర్డినేటర్‌లకు ఐడి కార్డులు అందచేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ పోలీస్ మాధవి, మహిళలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**చౌటకూరు, మే 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాడ్దానిపల్లి గ్రామంలో నల్ల పోచమ్మ ఆలయ పునరుద్దరణకు సరాఫ్‌పల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నందికంటి రామచంద్రారెడ్డి శుక్రవారం రూ. 21 వేల విరాళాన్ని అందచేశారు. గ్రామంలోని ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్థులు ఆలయ పున:నిర్మాణానికి శ్రీకారం చుట్టి గ్రామస్థుల నుంచి విరాళాన్ని సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా రామచంద్రారెడ్డి ఆలయ పునర్‌నిర్మాణానికి తన వంతుగా శుక్రవారం 21వేల రూపాయలను అందచేశారు.

## జనుము విత్తన ఉత్పత్తి రైతులకు చెక్కుల పంపిణీ

**చౌటకూరు, మే 30, ప్రభాతవార్త:** జనుము విత్తన ఉత్పత్తిలో అధిక దిగుబడులు సాధించిన రైతులకు శుక్రవారం చెక్కులు అందచేశారు. మండల పరిధిలోని పోచంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులకు శుక్రవారం జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనుముపై అవగాహక కల్పించి విత్తన ఉత్పత్తిలో అధిక దిగుబడులు సాధించిన పోసానిపల్లి రైతులు కుమార్‌స్వామికి రూ. 1,20,400, నాగప్పకు 49,120 రూపాయల చెక్కులను శాస్త్రవేత్త డాక్టర్ శోభ అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శోభ మాట్లాడుతూ జనుము విత్తనాలను రైతులకు అందించి పంట నుంచి తీసిన విత్తనాలను క్వింటాలుకు రూ. 8 వేల చొప్పున కొన్నామన్నారు. పచ్చిరొట్టెను పండించంతో రైతులు ఆర్థికంగా లబ్ది పొందడంతోపాటు భూములు సారవంతంగా మారుతాయని పేర్కొన్నారు. రైతులు అక్టోబరు, నవంబర్ మాసాల్లో విత్తనాన్ని పండించాల్సి ఉంటుందన్నారు. మార్చి మాసంలోపు పంటను కోసినట్లుయితే ఎకరానికి 5 నుంచి 7 క్వింటాళ్ల వరకు ఆదాయం వస్తుందని, అందుకు రైతులు విత్తన ఉత్పత్తికి ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు.

## సదాశివపేటలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**సదాశివపేట, మే 30, ప్రభాతవార్త:** పట్టణంలోని రవీంద్ర మోడల్ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యన శిబిరాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టిజి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ లేఖ్ డిస్ట్రిక్ మోయినాబాద్ అధ్యక్షులు ఓదెల రాజశేఖర్, డాక్టర్ వెంకట రాంగారెడ్డి, డాక్టర్ శివకుమార్, డాక్టర్ కిశోర్ కుమార్ తదితరులు 320 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. 110 మందికి కార్డియాలజిస్ట్, 158 మందికి జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు అందుకున్న వారికి ఉచితంగా మందులను అందచేశారు. అలాగే ఓదెల ఈశ్వరయ్య ఫౌండేషన్ సహకారంతో భోజన వసతి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఓదెల ప్రభుగుప్తా, కార్యదర్శి అశోక్‌కుమార్ బస్సా, కోశాధికారి వేణు, క్లబ్ సభ్యులు, సిడిసి చైర్మన్ గడీల రామ్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కంది కృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## పేద వధువుకు పుస్తెలు, మెట్టెలు బహూకరణ

**సిద్దిపేట అర్బన్, మే 30, ప్రభాతవార్త :** పేదలకు సేవ చేయడంలోనే జీవితంలో నిజమైన తృప్తి లభిస్తుందని కౌన్సిలర్, స్వర్ణకార సంఘం అధ్యక్షులు, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మవరం బ్రహ్మం, మాజీ కౌన్సిలర్ ధర్మవరం స్వప్నలు అన్నారు. శుక్రవారం చిన్నకోడూరు మండలం విఠలాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద వధువుకు పుస్తెలు, మెట్టెలు, గాజులు బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సేవ చేయలనే సదుద్దేశ్యంతో ఎంతో మంది నిరుపేద వధువులకు పుస్తెమట్టెలు, గాజులు అందజేయడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో పేదలను ఆదుకోవడానికి మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవతల దీవెనలు ప్రజలపై ఉండాలి

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ



గ్రామ దేవతకు పూజలు చేస్తున్న హరికృష్ణ

**సిద్దిపేట అర్బన్, మే 30, ప్రభాతవార్త :** గ్రామ దేవతల దీవెనలు, ఆశీస్సులు చల్లని చూపు గ్రామ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు లింగారెడ్డిపల్లిలో గ్రామదేవతల ప్రతిష్ట, పెద్దమ్మ దేవాలయం వార్షికోత్సవ ఉత్సవాలలో శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణలో గ్రామ దేవతలకు బోనాలు చేయడం తెలంగాణ సంస్కృతి అన్నారు. గ్రామ దేవతలకు బోనలు చేయడం వలన ప్రజలందరూ సంతోషంగా జీవిస్తూ పాడిపంటలు సమృద్ధిగా పండుతాయన్నారు. గ్రామంలో ఆయనకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, కలీం, పూజల గోపికృష్ణ, లక్ష్మీ, సాంబమూర్తి, బిక్షపతి, మీసం మహేందర్ యాదవ్, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేష్ ఖన్నా, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## జూన్ 3 నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

**కొండపాక, మే 30, ప్రభాతవార్త :** మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో జూన్ 3 నుండి 20వ తేదీవరకు భూ భారతిపై రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వై.శ్యామ్ తెలిపారు. జూన్ 3వ తేదిన రాంపల్లి, 4న ఖమ్మంపల్లి, 5న మర్పడ్గ, 6న గిరాయిపల్లి, 9న సిర్సనగండ్ల, 10న దమ్మక్కపల్లి, 11న కొండపాక, 12న జప్తినాచారం, 13న దర్గా, 16న బందారం, 17న అంకిరెడ్డిపల్లి, 18న దుద్దెడ, 19న విశ్వానాథ్‌పల్లి అండ్ రవీంద్రనగర్, 30న తిమ్మారెడ్డిపల్లిలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు

## కుకునూరుపల్లిలో రైతులకు వికసిత కార్యక్రమం

**కొండపాక, మే 30, ప్రభాతవార్త :** కుకునూరుపల్లిలోని రైతువేదికలో మెదక్ జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు వికసిత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శివరామన్, డాక్టర్ జాగిరిత్ రోహిత్, కెవికె తునికి శాస్త్రవేత్త శ్రీకాంత్ మాట్లాడుతూ వానాకాలంలో వరి, పత్తి, వివిధ పంటల సాగు పద్దతుల గురించి, కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలను రైతులకు వివరించారు. రైతులు వ్యవసాయ సమాచారం పొందడానికి కిసాన్ సారథి పోర్టల్ గురించి వివరించారు. కార్యక్రమంలో ఎఓ గోవిందరాజు, ఎఈఓలు రమ్యశ్రీ, శ్రీహరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయండి

**చేర్యాల, మే 30, ప్రభాతవార్త :** సిపిఐ చేర్యాల మండల 13వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో సిపిఐ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 31న (నేడు) పట్టణంలోని షాదీఖానలో జరిగే మహాసభలకు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్చాలి



తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

**జిల్లేడుచౌదరి గూడెం, మే 30, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్చాలని చౌదర్ గూడా ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలా మోహన్ నాయక్ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమాల్లో భాగంగా చౌదర్ గూడాలో పర్యటించారు. గ్రామంలోనిప్రజలనుకలిసిఅవగాహనకల్పించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఆమె అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో శిక్షణపొందినఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. ప్రైవేటు మోజులో పడిడబ్బులు వృధా చేసుకోవద్దని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులు కనిపిస్తుందని తెలిపారు .దీనిని ప్రతిఒక్కరు సద్వినియోగంచేసుకోవాలనిసూచించారు. ఉపాధ్యాయులు శివలింగమ్మ, మహేష్, చందర్‌నాయక్, మాలతి, హరిత, కవిత పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**జిల్లేడుచౌదరిగూడెం, మే30, ప్రభాతవార్త** : గ్రామాలలో అర్హత కలిగిన ప్రతిఒక్కరికిప్రభుత్వంఇందిరమ్మఇండ్లుమంజూరుచేస్తుందని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడుచలివేంద్రంపల్లి రాజు అన్నారు. శుక్రవారం జిల్లేడుచౌదరిగూడ మండలంలోని గాలి గూడెం, పెద్ద ఎలికిచెర్ల, ధర్మే తండా, వీరన్నపేట్, తదితర గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే గ్రామాలలో గల నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరా మాఇల్లు మంజూరు అవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌యాదయ్య,వడ్డే వెంకటరాములు, మల్లేష్ యాదవ్, బొమ్మగల శ్రీనివాస్, లింగం గౌడ్, ఇద్రీస్, వనంపల్లి శీను, నందు, హసన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం

**జిల్లేడుచౌదరిగూడెం, మే30, ప్రభాతవార్త** : గ్రామాలలో బీసీలందరూ ఐక్యంగాఉంటేనేఅభివృద్ధిసాధ్యమవుతుందబిసిసేన మండల అధ్యక్షురాలు ప్యాటజయశ్రీకాంత్‌అన్నారు.శుక్రవారంజిల్లేడుచౌదరిగూడ మండలంలోని చలివేంద్రంపల్లిగ్రామంలోబిసి సేనగ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.అధ్యక్షురాలుగాకుమ్మరిభీమమ్మ, ఉపాధ్యక్షు రాలు పి.పద్మమ్మ, ప్రధానకార్యదర్శిపిమాధవి,సహాయకార్యదర్శిఎన్.అంజమ్మ,కోశాధి కారిగా అహ్మద్బీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ కార్య దర్శులుచెన్నబాల్‌రాజు,ప్యాటశ్రీకాంత్,శ్రీనివాస్,గ్రామమహిళలు పాల్గొన్నారు.

## లైబ్రరీని సందర్శించిన సంయుక్త సంచాలకులు

**దౌల్తాబాద్,మే 30,ప్రభాతవార్త**:దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మన లైబ్రరీనిశుక్రవారంరోజు రాష్ట్రఉన్నత విద్యాశాఖ సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నేటి తరానికి సంబంధించిన అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలు,ఐదవ తరగతి నుంచి పీజీ వరకు విద్యను అభ్యసించే విద్యార్థులకు మన లైబ్రరీలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండటం చాలా సంతోషకరమన్నారు.రాబోయే రోజుల్లో ఎలాంటి పోటీ పరీక్షలనైనా రాసి ఉద్యోగాలు నంపాదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ లైబ్రరీయన్ సెక్రెటరీ సురేష్‌బాబు,మన లైబ్రరీ అధికారులు పాల్గొన్నారు.

## ఛారిటబుల్ ట్రస్ట్‌గా శ్రీ ఆంజనేయ షిర్డీసాయి అయ్యప్ప దేవాలయం

ఘట్‌కేసర్ రూరల్, మే 30, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ అన్నోజిగూడలోని శ్రీ ఆంజనేయ షిర్డీసాయి అయ్యప్ప దేవాలయాన్ని ఛారిటబుల్ ట్రస్ట్‌గా ఏర్పాటు చేసినట్లు దేవాలయ ట్రస్టు చైర్మన్ బాలగోని బాల్‌రాజ్ గౌడ్ శుక్రవారం తెలిపారు. దేవాలయ ట్రస్టు సభ్యులు ఆలయ ప్రాంగణంలో సమావేశమై ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యుల వివరాలు వెల్లడించారు. ఆలయ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్‌గా బాలగోని బాల్‌రాజ్ గౌడ్, కోశాధికారిగా బాలగోని వెంకటేష్ గౌడ్, సభ్యులుగా ఊదారి సుదర్శన్, నానావత్ రాజు, బాలగోని సాయిరాజ్‌లను నియమించినట్లు తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మరిన్ని వసతులు కల్పించనున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు.తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**నందిగామ మే 30 ప్రభాతవార్త**: నందిగామ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ అభిమాని బీస జంగయ్య కుమారుడు బిసా కళ్యాణ్ కుమార్ వివాహం శుక్రవారం బసవ అంజయ్య ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.ఈవివాహానికిషాద్నగర్‌ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులు కళ్యాణ్ కుమార్ చరిత వధూవరులను ఆశీర్వదించారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి,ముబారక్, సిడితండా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, కాంగ్రెస్ వీరాభిమానులు లక్ష్మణ్ నాయక్, వెంకటేష్, శేఖర్ ,సోమ్లా నాయక్, బీస సాయిబాబు, తడకల జంగయ్య, పబ్బతి కరుణాకర్, బీస రవి, బీసబాలరాజ్, బీస నర్సింగ్ రావు, బిస శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మద్యం మత్తులో యువత చిత్తు

**నందిగామ,మే30ప్రభాతవార్త:**ఏఊరుచూసినా ఏమున్నది గర్వకారణం.. బెల్ట్ షాపులజోరు..వేరసి మూడు పువ్వులు ఆరుకాయల్లా సంపాదించి సొమ్ము చేసుకుంటున్నారు.బెల్టుషాపుల బారినపడి బంగారు జీవితాలుగాల్లో కలిసిపోతున్నాయి. కుర్ర కారు తెలిసి తెలియని వయసులో మద్యానికి అలవాటుపడి మత్తులో ఏం చేస్తున్నారో తెలియక తమ జీవితాలను అర్థాంతరంగా పాడు పాడు చేసుకుంటున్నారు అనే విమర్శలు వెల్లవెత్తుతున్నాయి.నందిగామ మండలంలో మామిడిపల్లి, చేగూరు, నర్సప్పగూడ,మేకగూడ,రంగాపూర్, సిడి తండా, నందిగామ, చంద్రాయన్ గూడ, మొదల్లగూడ, నందిగామ పారిశ్రామిక ప్రాంతంలో బెల్ట్ షాపుల దందా కొనసాగుతుంది. ఉదయం మొదలు అర్ధరాత్రి దాక వైన్ షాపులనుతలపించేలాబెల్ట్‌షాపులు నడుపుతున్నారు. నందిగామలో మొన్న బుధవారం మధ్యాహ్నం ఓ వలస కార్మికుడు పసివాలున్ని పట్టుకొని పీకలదాక తాగి వీరంగం సృష్టించాడు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ అండ్ పోలీస్ అధికారులు బెల్టు షాపులపై తనిఖీలు నిర్వహించి సామాన్య ప్రజలను కాపాడాలని గ్రామీణులు కోరుతున్నారు.

## చదరంగం క్రీడాకారులకు శుభవార్త

**షాద్‌నగర్, ప్రభాతవార్త,మే30** : షాద్‌నగర్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జూన్4వ తేదీన పట్టణంలో చదరంగ పోటీలు నిర్వహిస్తున్న టోర్నమెంట్ నిర్వాహకుడు ఆర్బిటర్ వానరసి జగన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాల పక్కన గల పతాంజలి యోగా సెంటర్ ఆవరణలో షాద్‌నగర్ టౌన్ లెవర్ రెండం చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో 7,9,11,13,15,17 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు అందరికీ అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందజేయన న్నట్లు తెలిపారు. క్రీడాకారులు తమ పేర్ల నమోదు, ఇతర వివరాలకు 9346843126,9666723582 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

# రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి

**నవాబుపేట మే 30,ప్రభాతవార్త** : వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులుమృతి చెందిన సంఘటనలు గురువారం రాత్రి మండల పరిధిలోని గేటువనంపల్లి సమీపంలో, శుక్రవారం మండల పరిధిలోని వట్టిమీనపల్లిలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని మాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాలపూరం సుధాకర్ (42) వృత్తిరీత్యా జిల్లాకేంద్రంవికారాబాద్‌లోనివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలోఆయనమోటారు సైకిల్‌పై మోమిన్‌పేట వైపు నుండి విరారాబాద్ వైపు వస్తున్నారు.ఈతరుణంలో మోటారు సైకిల్ అదుపు తప్పి కిందపడిపోయారు. తీవ్రగాయాలకు గురైయ్యారు. ఇదే రోడ్డుపై నుండి వికారాబాద్ వైపు వస్తున్న వారు గుర్తించి వెంటనే అంబులెన్స్‌కు, కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అంధించారు. ఉటా ఉటినా పోలీసులు, తదిరులు చేరుకుని అంబులెన్స్ ద్వారా వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితివిషమంగాఉందని వైద్యులు సూచించడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో సుధాకర్‌మృతి చెందారు. ఈనేపథ్యంలో ఎస్‌ఐ అరుణ్‌కుమార్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం వట్టిమీనపల్లి సమీపంలో చోటుచేసుకున్న ఘటనలో వట్టిమీనపల్లి గ్రామానికిచెందిన గొల్ల కిష్టయ్య(55) ఘటనస్థలంలోనేమృతిచెందారు. ఈ ఘటనకు సందంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కిష్టయ్య ప్రధాన రోడ్డు ప్రక్కనఉన్న తనపొలంవద్దరోడ్డు గట్టుపై నినబడి పొలాన్ని పరిశీలిస్తున్నాడు. ఈ నేపథ్యంలో శంకర్‌పల్లి వైపు నుండి అతివేగంగా వస్తున్న టిఎస్ 12 యుడి 4540 నెంబరు గల డిసిఎం వ్యాను నిలబడి ఉన్న కిష్టయ్యను బలంగా



ఢీకొట్టడంతో ఎగిరి పొలంలో పడి పోయాడు. ఈ దృశ్యాన్ని గమనించి పరిసర పొలాల వారు వెంటనే ఘటన స్థనానికి చేరుకున్నారు. రోడ్డుప్రక్కనేఉన్నగ్రామస్తులకు సెల్‌ఫోన్ ద్వార సమాచారం అందించడంతో అప్రమత్తమైనా గ్రామస్తులుడిసిఎం వ్యానును వెంబడించారు. ఈ నేపథ్యంలో తప్పించుకోపోయిన డిసిఎం డ్రైవర్ పులుమామిడి గ్రామం వైపు వాహనాన్ని మళ్ళించే యత్నంలో మలుపులో ఉన్న కల్వర్టును ఢీకొనటంతో వాహనంనిలిచిపోయింది. వెంబడిస్తున్న వట్టిమీనపల్లి గ్రామస్తులు డ్రైవర్‌ను పట్టుకునిపోలీసులకు అప్పగించారు. ఘటన స్థలానికి ఎస్‌ఐ అరుణ్‌కుమార్ చేరుకుని పరిస్థితులనుసమీక్షించారు.చృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## ట్రాఫి క్ పై వాహనదారులు అవగాహన కలిగి ఉండాలి



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రమేశ్

**కుల్కచర్ల మే 30, ప్రభాతవార్త:** ట్రాఫిక్ సమస్యల పట్ల వాహనదారులు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం కేంద్రంలో పలు గ్రామాలకు చెందిన వాహనదారుల యజమా ఎలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల్కచర్ల మండల కేంద్రంలో చౌరస్తాలో అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తూ ట్రాఫిక్ కి అంతరాయం చేయకూడదని అలా చేయడం వల్ల ఇతరులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వారికి సూచించారు. అన్ని గ్రామాలకు సంబంధించిన ఆటోలు అ నుకూలమైన ప్రజా రవాణాకి పథకం కలగకుండా ఖాళీ ప్రదేశాలలో వాహనాల ఎ పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు. కొందరు ఇతరుల వద్ద వాహనాలు కొ నుగోలు చేసినప్పుడు వెంటనేతమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆటోలకి సంబంధించిన ఆర్‌సి లైసెన్స్ ఇ న్సూరెన్స్ పొల్యూషన్ మొదలైన ధ్రోపత్రాలు జిరాక్స్ గాని శరవరిలోకాన్ని అందుబాటులో ఉంచుకోవాలని చెకింగ్ అధికారులు బండి ఆపినప్పుడు సరైన ధ్రువ పత్రాలు చూపించాలని తప్పనిసరిగా ప్రతి వాహనానికి ఇ న్సూరెన్స్ చేయించుకోవాలని అన్నారు. ఇంకా లైసెన్స్ లేని వారు వెంటనే లైసెన్స్ తీసుకోవాలని అ నుమతికి మించి ఎక్కువ ప్రయాణికుల ఎ ఆటోలు తీసుకెళ్లి రాదని మద్యం సేవించి ఆటోలు నడపడం వల్ల పలు ప్రమాదాలు జరిగాయని సూచించి అటువంటి ఆటోల ఎ సీజ్ చేసి పోలీస్‌స్టేషనుకు తరలిస్తామని హెచ్చరించారు. ఆటోలు నడిపేవారు చాలావరకునిరుపేదలని మీరు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే తగునీయమనిబంధనలు పాటిస్తూ వాహనం నడపాలని లేనియెడల తీవ్రఇబ్బందులకు గురవలసి వస్తుందని వారికి సూచించారు. ఈమేరకుఆటోయజమా నులసమస్యల ఎ ఆయన అడిగి తెలుసు కున్నారు. బండవెలికిచెర్ల, సాల్వీడ్, చల్లాపూర్ పుట్టపహాడ్ చౌడపూర్ ఇప్పాయిపల్లి కుసుమసముద్రంతదితరగ్రామాల ఆటోడ్రైవర్లుపోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**నందిగామ మే30 ప్రభాతవార్త,** నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో శుక్రవారం మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రజలకు వైద్యం అందజేసి మందులను పంపిణీ చేశారు. మార్బుల్ గ్రామీణ ప్రాంతంలో నిరుపేదలకు ఉచితంగా వైద్యం అందజేసి మందులను పంపిణీ చేసిన మాఫౌండేషన్ యాజమాన్యానికి నర్సప్ప కూడా గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా ఫౌండేషన్ యాజమాన్యం సునీత జి కుమార్ డాక్టర్ కోమల్ దీపిక అఖిల్ సాయికిరణ్ సాహితి స్వరలతఅంగన్వాడి టీచర్ శోభ రాణి తదితరులు పాల్గొన్నారు.నిరుపేదఅందజేశారు. ఈ ఓట్లు మనకు అవసరమా విజయవాడమా ఫౌండేషన్ నందిగామ మండల కేంద్రంలోని నర్సప్పగూడ గ్రామంలో ఫ్రీగా నిర్వహించిన మా ఫౌండేషన్ యాజమాన్యం సునీత,జికుమార్,డాక్టర్‌కోమల్,దీపిక, అఖిల్, సాయికిరణ్, సాహితీ, స్వర్ణలత అంగన్వాడి టీచర్ శోభారాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## షాదీఖానా నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

**కొడంగల్,మే 30ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని షాదీఖానా(ఉర్దుఘర్) నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు ఎస్కే.గుల్షన్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటుందన్నారు..కొడంగల్ పట్టణంలో శిధిలావస్థలో ఉన్న ఉద్దూ ఘర్(షాదీఖానా) నిర్మాణం కోసం పలుమార్లు ఆందోళనలు, ధర్నాలుచేసినాప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. షాదీఖాన నూతనభవనం నిర్మిస్తామని ప్రొసిడింగ్‌లతో కాలయాపన చేయడ తప్ప చేసింది ఏమిలేదన్నారు.సీఎం స్వంత నియోజకవర్గంలో అభివృద్ధి చేపట్ట కపోవడం విడ్డూరంగాఉందన్నారు.కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి ప్రస్తుతం సీఎం హోదాలో ఉన్నా..కొడంగల్ ప్రాంతఅభివృద్ధిచేపట్టడంలోవెనుకడుగువేయడంసరైంది కాదన్నారు .ఇప్పటికైనా ఉర్దూ ఘర్ నిర్మాణ పనులు చేపట్టాలని లేని పక్షంలో ధర్నా కార్యక్రమాలు చేపట్టేందుకు వెనుకాడేది లేదన్నారు.ఈ సమావేశంలో నాయకులుఎండీ.సర్తాజ్‌హుస్సేన్,షేక్‌రోమాన్,ఎండీ.ముర్తాజా హుస్సేన్,వ ఎండీ.అజార్,సయ్యద్ అక్తర్ హుస్సేన్,షేక్ అబీద్,ఖాద్రీ,అమీర్, ఖలీదు,సలీం,అర్షద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## మోసాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు



పత్తి విత్తనాలను పరిశీలిస్తున్న ఏఓ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, మే 30, ప్రభాత వార్త:** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను మాత్రమే అమ్మాలని, కల్తీలతో మోసాలకు పాల్పడితే అట్టి వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆమనగల్లు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా అనుసరించాలని ఆయన సూచించారు.శుక్రవారం ఏవో శ్రీనివాస్ గౌడ్ పట్టణంలోని పలు ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణాలలో అమలు చేస్తున్న రికార్డులను పరిశీలించారు. అలాగే ఆయా దుకాణాలలో ఉన్న విత్తనాలు దానికి సంబంధించిన కంపెనీ వివరాలను పరిశీలించారు. దాంతోపాటు విత్తనాలనాణ్యతను పరిశీలించేందుకు రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పంపించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలం వ్యవసాయ సీజన్ దృష్టిలో ఉంచుకొని డీలర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దుకాణాల వద్ద రైతులు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని తెలిపారు. కల్తీ విత్తనాలు ఎరువులు, అధిక ధరలతో రైతులను మోసం చేస్తే చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

## కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు



**మేడ్చల్,మే30 ప్రభాతవార్త** : ఎల్లంపేట మున్సిపల్ నూతన కమిషనర్ నిత్యానంద్‌నుకాంగ్రెస్‌నాయకులుగురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెప్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాహుల్ యాదవ్, నాయకులు కరుణాకర్‌రెడ్డి, నారాయణ గౌడ్, పాషా, వెంకటేష్ గౌడ్, సురేష్, మహేందర్, నాగేష్ గౌడ్, నరేష్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ ఎమ్మెల్యే కారుకు ప్రమాదం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే30** : మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ ఎమ్మెల్యే వాకిటిశ్రీహరికి పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుండి మహబూబ్‌నగర్ వైపు వెళ్తున్న టీజీ38 6669 నెంబరు గల ఇన్నోవా కారును పక్కనుండి వస్తున్న ఐ20 కారు వేగంగా ఢీకొట్టింది. షాద్‌నగర్ రాయికల్ టోల్‌ప్లాజా వద్ద ఈ ఘటన చోటు చేసుకోగా ప్రమాదంలో ఎమ్మెల్యే కారు స్వల్పంగా ధ్వంసం కాగా ఎవ్వరికీ ఎలాంటి గాయాలు కాలేదని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించాలి

**షాబాద్, మే 30, ప్రభాతవార్త**: రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని శంకర్ వ్యవసాయశాఖ విశ్వవిద్యాలయం శాస్త్ర వేత్తలు రైతులకు సూచించారు. మండల పరిధిలోని మక్తగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలోపాల్గొని రైతులకు వ్యవసాయ పరమైన మెలకువలను అందజేశారు. పంటల సాగులో తప్పనిసరిగా మార్పిడి చేయాలని రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, అజయ్ కుమార్, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.



# 8 మంది డాక్టర్ల డిప్యుటేషన్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం

### పభుత్వ ఆసుపత్రి నిర్వహణ అధికారి విష్ణువర్ధన్‌తో ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే30** : నియోజకవర్గ ప్రజలు కార్పోరేట్ వైద్యం చేయించుకోలేకఉచిత వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శిస్తారని, వారికి నాణ్యమైన సేవలు అందించాల్సిన వైద్యులు వారి వెసులుబాటు చూసుకొని రోగులను గాలికి వదిలేసి పోతామంటే ఎలా.? కొంచమైనా బాధ్యతలేదా.? డిప్యుటేషన్లపై వెళ్తానంటే ఇక్కడ సేవలు అందించేదెవరు.? ఎవరి సహకారంతో ఈ డిప్యుటేషన్ల దందా నడిచింది.? అంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, సంవిధాన్ బచావో తెలంగాణ రాష్ట్ర సభ్యుడు వీర్లపల్లిశంకర్‌ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం షాద్‌నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి కార్యనిర్వహణాధికారి డాక్టర్ విష్ణువర్ధన్ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించిన విషయాలను సేకరించి ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం చర్చించారు.

ఈ క్రమంలో 8 మంది ఉద్యోగులు డిప్యుటేషన్‌పై వెళ్లారని తెలుసుకొని ఎమ్మెల్యే శంకర్ ఆశ్చర్యానికి గురయ్యారు. ఇదేం పద్దతని ప్రశ్నించారు. ప్రజలు సేవలు అందిస్తామని ఉద్యోగాల్లో చేరి తమ వెసులుబాటు కోసం వేరే చోటికి వెళ్లిపోవడం మంచి సంప్రదాయం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో పేద ప్రజలకు ఎవరు వైద్య సేవలు అందించాలని ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, తదితర అధికారులతో ఎమ్మెల్యే ఫోన్లఓ మాట్లాడారు. ఆసుపత్రిలో ఇద్దరు గైనకాలజిస్టులు, ఇద్దరు చిన్న పిల్లల వైద్యులు, మరో ఎంబీబీఎస్ వైద్యుడు, ఊపిరితిత్తుల స్పెష్టలిస్టు, చర్మ వైద్య నిపుణుల విభాగంలో పనిచేస్తున్న వైద్యులు ఇలా 8 మంది వరకు డిప్యుటేషన్లపై ఎలా వెళ్లారని ప్రశ్నించారు. తమ సౌలభ్యం కోసం పేదల ప్రాణాలను బలి పెడతారా, అలాంటప్పుడు ఈ వృత్తిలోకి ఎందుకు వస్తారని ఎమ్మెల్యే నిలదీశారు.

ప్రభుత్వ శాఖల్లో అతి ముఖ్యమైన వైద్య ఆరోగ్యశాఖలో షాద్‌నగర్‌లో డిప్యుటేషన్ల పర్వంపై ఎమ్మెల్యే శంకర్ తీవ్ర ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు.ఇ వెంటనే ఈ డిప్యుటేషన్లను రద్దు చేసుకోవాలని, లేకపోతే ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ ఉద్యోగులు ఇష్టానుసారంగా డిప్యుటేషన్లపై వెళ్లామంటే కుదరదని, ప్రజలకు అసౌకర్యం కల్పిస్తామంటే తాను ఊరుకోనని ఎమ్మెల్యే శంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంత పెద్దవారైనా డిప్యుటేషన్ల కోసం రెకమండ్ చేస్తే తన నియోజకవర్గంలో చెల్లదని ఎమ్మెల్యే ఖరాఖండిగా చెప్పారు.

తనవద్ద పనిచేసే ఉద్యోగులను ఎవరో రెకమండ్ చేసి డిప్యుటేషన్లపై తీసుకు వెళ్తామంటే ఎలా కుదురుతుందని శంకర్ అసహనం వ్యక్తం చేశారు. ఈవిషయాన్ని వైద్యఆరోగ్యశాఖమంత్రితోపాటు అవసరమైతే ముఖ్యమంత్రితో కూడా మాట్లాడతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

షాద్‌నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో డిప్యుటేషన్లపై వెళ్లిన వారి జాబితాలో కళ్లకు సంబంధించిన సివిల్ సర్జన్ పద్మలత, చిన్నపిల్లల వైద్యులు హసీబ్ జహన్, ఖాజా ఖలీమొద్దిన్, గైనకాలజిస్టులు మాధవీలత, రాధిక ఎంబీబీఎస్, ఊపిరితిత్తుల స్పెషలిస్టు శివ రాహుల్, కాంట్రాక్ట్ ఉద్యోగిని డాక్టర్ సౌమ్యశ్రీ, చర్మవైద్య నిపుణుడు షేక్‌సింగ్ డిప్యుటేషన్లపై వెళ్లినట్లు ఎమ్మెల్యే గుర్తించారు.

## రియల్టర్‌పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు



**ఘట్‌కేసర్‌రూరల్, మే30, ప్రభాతవార్త:** నకిలీడ్యాకుమెంట్లతోప్లాటు విక్రయించడమే కాకుండా సదరు వ్యక్తిని బాధితుడు ప్రశ్నించగా కులం పేరుతో దూషించిన రియల్టర్‌పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు పోచారం ఐటీ కారిడార్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలాఉన్నాయి.వరంగల్ జిల్లా పరకాలకు చెందిన పసుల మొగులయ్య(53), జీవనోపాధికొరకు హైదరాబాద్ రామంతాపూర్ హోటల్‌లోసప్లయర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. 2019 సంవత్సరంలో కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్లు 740 పార్టు, 741 పార్టు, 742 పార్టులోని ఏకశిలా వెంచర్‌లో ప్లాట్ నెంబరు 1275 లో 100 గజాల స్థలాన్ని నారపల్లి బాబానగర్‌లో నివాసం ఉంటున్న రియల్టర్ చెర్కు శివారెడ్డి మధ్యవర్తిత్వం ద్వారా కట్కూరి ప్రభాకర్ రెడ్డి అనే వ్యక్తి నుండి బాధితుడు మొగులయ్య కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రభాకర్ రెడ్డి నకిలీ డాక్యుమెంటు సృష్టించి ప్లాటు విక్రయించినట్లు బాధితుడు ఇటీవల తెలుసుకున్నాడు.దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడుప్లాటు కొనుగోలులో మధ్యవర్తిత్వం చేసిన శివారెడ్డిని తన భార్య, స్నేహితుడు కృష్ణారెడ్డితో కలిసి వెళ్లి నిలదీశాడు. ప్లాటుకోసం పెట్టుబడి పెట్టిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరితే సదరు శివారెడ్డి బెదిరింపులకు పాల్పడుతూ కులం పేరుతో బాధితుడు మొగులయ్యను దూషించినట్లు తెలిపారు. రియల్టర్ బెదిరింపులతో పాటు కులం పేరుతో దూషించడంతో తీవ్ర మనస్థాపానికి గురై బాధితుడు పోచారం ఐటీ కారిడార్ పోలీసులకు ఫిర్యాదు చేసి తనకు న్యాయం చేయాలని కోరారు. దీంతో బాధితుడి నుండి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచారణ జరిపి శివారెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజు వర్మ తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న 5 డీఏ లు మంజూరు చేయాలి

**బొంరాస్‌పేట్ మే 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆవిర్భావం రోజున పెండింగ్ లో ఉన్న 5 డీఏ లు మంజూరు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం శుభవార్త తెలపాలని తపస్ ఉపాధ్యాయ సంఘం నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 26.39 శాతం డీఏ జూలై 2022 నుండి అమలవుతుండగా జనవరి 2023 నుండి 2025 వరకు 5 డీఏ లు పెండింగ్ లో ఉన్నట్టు సంఘం నేతలు తెలిపారు. సుమారుగా 15 శాతం పైన కరువు భత్యం ప్రభుత్వం ఉద్యోగులకు మంజూరు చేయవలసి ఉందని వారు అన్నారు. జూలై 23 నుండి అమల్లోకి రావల్సిన 12వ నూతన వేతన సవరణ సంఘం పిఆర్సి 23 పైన రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని సంఘం నేతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం పీఆర్సి కమిటీ 2023 స్వీకరించి 45 శాతం ఫిట్మెంట్తో అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని వారు అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు ట్రెజరీల యందు పేరుకుపోతున్నాయి తప్ప పాస్ కావడం లేదని ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయడం లేదని సంఘం నేతలు తెలిపారు. గత సంవత్సర కాలంగా రిటైర్డ్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలు అందకపోవడం వల్ల ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుఅప్పులబారినపడుతున్నారని కొందరు గుండెపోటుతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎ అందించాలనే గొప్ప లక్ష్యంతో వేసవి సెలవుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం చేపట్టింది.అట్టి ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని తపస్ ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వానికివిజ్ఞప్తి చేస్తుంది.ఈసమావేశంలో తపస్‌జిల్లా అధ్యక్షులు కొత్తగాడి అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు బాకారం మల్లయ్య మండల అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులు శ్రీప్రియ ఉన్నారు.

## ఉపాది హామీ కూలీల బిల్లులు వెంటనే చెల్లించాలి



కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, కార్మికులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, మే 30 ప్రభాతవార్త** : ఉపాధీ హామీ కూలీల బిల్లులు వెంటనే చెల్లించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ అన్నారు. సీపీఎం పార్టీ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ కూలీల బిల్లులను చెల్లించాలన్నారు. ఎనిమిది మంది బిజెపి ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణకు ఒరిగిందేమిలేదన్నారు. బిజెపి ప్రభుత్వం ఏదల ప్రభుత్వం కాదని,బూర్జువా భూస్వామ్య బడా కార్పొరేట్ల అదాని అంబానీ గుప్పిట్లో నడుస్తున్న ప్రభుత్వమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంజయ్య, కందుకూరి జగన్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, సిపిఎం డివిజన్ కార్యదర్శి దేవేందర్, వ్యవసాయ కార్మిక సంఘం చేవెళ్ల, శంకర్‌పల్లి మండలాల అధ్యక్షులు మహేందర్, మల్లేష్, మొయినాబాద్ సిఐటీయూ మండల ఉపాధ్యక్షులు ప్రభుదాస్, ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

**పూడూరు,మే 30,ప్రభాతవార్త** : ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకునాణ్యమైన విద్య అందుబాటులో ఉందని ప్రధానోపాధ్యాయులుమధు పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని కడుమూరు గ్రామ ప్రాథమిక పాఠశాల అద్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషుమీడియం అందుబాటులో ఉందని,శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో పాటుఉచితపాఠ్యపుస్తకాలు,ఏకరూపదుస్తులు,మధ్యాహ్నభోజనం అందజేయడం జరుగుతుందని వివరించారు.ప్రతిఒక్కరుతమ పిల్లలను ప్రభుత్వపాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు.ఉపాధ్యాయులు అనూష, హరిష్‌బాబు,గ్రామపెద్దలుఅనంతయ్య,శ్రీశైలం,శ్రీను,రమేష్, ఫయిమ్,అనంతయ్య పాల్గొన్నారు.

## పభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు కృషి చేయాలి

**పూడూరు, మే 30, ప్రభాతవార్త** : ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకాదేవి సూచించారు.శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి ఆదర్శ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకొని నాణ్యమైన విద్యను భోదించాలని వివరించారు.ప్రైవేటే పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్య లభిస్తుందన్న నమ్మకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి విద్యార్థుల అడ్మీషన్ శాతాన్ని పెంచాలన్నారు.ఈ సందర్భంగా టెక్స్ట్‌బుక్ రచయిత,రిటైర్డ్ ప్రొఫెసర్‌కోయ వెంకటేశ్వర్‌రావు,ఎస్.ఏ.పి కళాశాల ప్రిన్సిపల్ డా.వీరయ్యను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సాయిరెడ్డి,డిఆర్‌పిలు బాల్‌రాజ్, వెంకటయ్య, రవికుమార్, లాలయ్య, శివకుమార్,రాందాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు